# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 230 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 11 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-


# కూటమి గెలుపే.. ప్రధాన లక్ష్యం..

- మధ్యతరగతి ప్రజల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- తణుకు ప్రజాగళం సభలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్
- జగన్ సింగిల్‌గా రావట్లేదు.. శవాలతో వస్తున్నారు: చంద్రబాబు
- రైతును ఏడిపించిన ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవాలి: పవన్

**తాము అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డిఎస్‌సిపై చేస్తామని, దాంతో పాటు యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తామని, అందుకే పొత్తు పెట్టుకున్నామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. మధ్య తరగతి ప్రజానీకం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు ప్రజాగళం యాత్రలో భాగంగా బుధవారం పశ్చిమగోదావరి జిల్లా తణుకులో టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు.**




**తణుకు, నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరుపార్టీల అధినేతలు హెలికాప్టర్‌లో తణుకులోని పాలిటెక్నిక్ కళాశాలకు, అక్కడి నుంచి రోడ్ షోగా నరేంద్ర సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభకు చేరుకున్నారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ జగన్ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని కోరారు. తాను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పవన్ భేషరతుగా మద్దతిచ్చారని, ఇది ఎన్నటికీ మర్చిపోనని అన్నారు. ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో పవన్ పని చేస్తున్నారని వివరించారు. కేంద్రం సహకారం అవసరమని బిజెపితో పొత్తు పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. 2014లో మాదిరిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 స్థానాలు టిడిపి కూటమికి ఇవ్వాలని కోరారు. ఉద్యోగాలు కావాలన్నా, పోలవరం పూర్తి కావాలన్నా కేంద్రం మద్దతు కావాలని, అందుకే బిజెపితో పొత్తు పెట్టుకున్నామని సమర్థించుకున్నారు. విధ్వంస పాలన, గంజాయి, డ్రగ్స్ కార్యకలాపాలు, రహదారుల ఛిద్రం, అప్పులు, కల్తీ మద్యం, దళితుల హత్య వంటి వాటిపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. రైతులు ఆనందంగా లేరని

వివరాలు 2లో..

## జనసేనాని పవన్ కల్యాణ్‌కు ఈసీ నోటీసులు..




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఎన్నికల సంఘం బుధవారం (ఏప్రిల్10) నోటీసులు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని.. ఈ నెల 7న అనకాపల్లి బహిరంగ సభలో సీఎం జగన్‌పై పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని పవన్ కల్యాణ్ కు నోటీసు ఇచ్చారు.



## మసీదులు ముస్తాబు

వివరాలు 2లో..



## సిఎస్ జవహర్ రెడ్డి మార్పుకు రంగం సిద్ధం?

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జవహర్ రెడ్డి స్థానంలో నీరవ్ కుమార్ ప్రసాద్ లేదా ఆర్ పి సిసోడియాలు నియామకం ఈ రాత్రి లేదా రేపు ఆదేశాలు వెలువడే అవకాశం ఉన్నట్లు ఈసి వర్గాల వెల్లడి. జవహర్ రెడ్డి స్థానంలో ఐదుగురు అధికారులను పరిశీలించి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సీనియర్ ఐఎఎస్‌లు నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్‌పి సిసోడియా, రజత్ భార్గవ్, శ్రీలక్ష్మి, అనంతరామ్‌ల పేర్లు ఇప్పటికే ఈసి పరిశీలనకు రాష్ట్ర సిఈఓ పంపినట్లు సమాచారం.

## గుర్తుతెలియని ప్రచార హోర్డింగ్‌లపై ఈసీ నిషేధం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల ప్రచార హోర్డింగులపై ప్రింటర్ మరియు పబ్లిషర్‌ల స్పష్టమైన గుర్తింపును తప్పనిసరి చేస్తూ భారత ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలను బుధవారం( ఏప్రిల్ 10) ఆదేశించింది. మున్సిపాలిటీల స్థలాల్లో గుర్తింపు లేకుండా ఉన్న హోర్డింగ్‌లపై ఈసీకి ఫిర్యాదులు అందడంతో ప్రధాన ఎన్నికల కమిషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 127%ూ%, ప్రింటర్ మరియు ప్రచురణకర్త

వివరాలు 2లో..



## బాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రొగ్రెస్ రిపోర్ట్..

### సీఎం జగన్మోహన్‌రెడ్డి

పల్నాడు జిల్లా: జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం

వివరాలు 2లో..






## ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

వివరాలు 2లో..


## ఏపీ రాజధానిపై స్పష్టత లేదు

### కార్యాలయం ఏర్పాటుపై ఆర్‌బీఐ స్పందన

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీకి రాజధాని ఏదో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం వల్లే ఆర్‌బీఐ కార్యాలయం ఏర్పాటు విషయంలో నిర్ణయం తీసుకోలేదని ఆ సంస్థ జనరల్ మేనేజర్ సమిత్ తెలిపారు. అమరావతిలో ఆర్‌బీఐ కార్యాలయం ఏర్పాటుపై గుంటూరుకు చెందిన జాస్తి వీరాంజనేయులు 2023లో ప్రధాని కార్యాలయానికి లేఖ రాశారు. అఖిలభారత పంచాయతీ పరిషత్ ఏపీ అధ్యక్షుడి

వివరాలు 2లో..



## 500 ఏళ్ల తర్వాత జన్మస్థలంలో శ్రీరామ నవమి ఉత్సవాలు

**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ :** అయోధ్యలో నిర్మితమైన రామమందిరంలో తొలిసారి శ్రీరామ నవమి ఉత్సవాలు జరగనున్నాయి. అయితే, సుమారు 500 సంవత్సరాల తర్వాత ఆయన జన్మస్థలమైన అయోధ్యలో ఈ ఏడాది రామనవమి వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 17న మధ్యాహ్నం 12 గంటలకు సూర్యకిరణాలు రామ్లల్లా నుదుటిపై 75 %వీవీ% వ్యాసార్థంలో వృత్తాకార తిలకంలా 4 నిమిషాల పాటు ప్రకాశించనున్నాయి. కాగా, జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరు అయినారు. అంతే కాకుండా ఈ కార్యక్రమానికి దేశములోని

వివరాలు 2లో..

## అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ :** మద్యం కుంభకోణంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టు వెలువరించిన తీర్పును ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ (%ూతీజఱఅఒ ఖవయితీఱఝశ్రీ%) సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలు చేసినట్లు ఆయన తరఫున న్యాయవాది వివేక్ జైన్ బుధవారం వెల్లడించారు. హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై కూడా పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. ఈడీ వద్ద తగిన ఆధారాలున్నాయని.. అందుకే పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు న్యాయస్థానం పేర్కొంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని వ్యాఖ్యానించింది. మనీలాండరింగ్‌పై ఈడీ ఆధారాలు చూపించిందని, గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని పేర్కొంది. సీఎంకు ఒక న్యాయం, సామాన్యులకు మరొక న్యాయం ఉండదని తేల్చి చెప్పింది. మద్యం విధానం కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను (%ూతీజఱఅఒ ఖవయితీఱఝశ్రీ%) ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు ఈడీ తమ కస్టడీలోకి



వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## ఉగాది.. రంజాన్

రాష్ట్రంలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా ముగిశాయి. ఒక్కరోజు తేడాతో గురువారం రంజాన్ పర్వదినం వచ్చింది. గతంలో కొన్నిసార్లు వినాయక చవితి, రంజాన్ ఒకే సమయంలో వచ్చిన దాఖలాలున్నాయి.

గంగా జమునా తెహజీబ్కు ప్రతీక అయిన హైదరాబాద్ నగరంలో ఈ రెండు పండుగల సమయాల్లోనే కాదు.. ప్రతీ సందర్భంలోనూ హిందూ ముస్లిం భాయి భాయి అనే సందేశం వినిపిస్తూ ఉంటుంది. మత సామరస్యం ఎల్లెడలా పరిఢవిస్తూ ఉంటుంది. గణేశ్ మండపాల తయారీలో అత్యధిక సంఖ్యలో పాలుపంచుకునేది ముస్లిం సోదరులే. ఇలా ఒక తల్లిబిడ్డల్లా కలిసి మెలిసి ఉండే ప్రజలకు ఇప్పుడు అసలు సిసలు సవాల్ ఎదురుకాబోతోంది. అదే లోక్సభ ఎన్నికల ప్రహసనం.

అందరూ ప్రశాంతంగా నిద్రపోతున్న వేళ%ూ% గుంట నక్కలూ, గుడ్ల గూబలూ ఆ ప్రశాంతతను భగం చేసేం దుకు శతవిధాలా ప్రయత్నిస్తుంటాయి. ఇప్పుడు తెలంగాణలో పరమత సహనం, సోదరతత్వం, పరస్పర గౌరవంతో కూడిన ప్రశాంతతను భగం చేసేందుకు అలాంటి ప్రయత్నమే జరుగుతోంది. మొన్నటిదాకా గుడి%ూ% ఇప్పుడు '%ూ%.డీ' పేరిట ఒక అతి పెద్ద అల (వేవ్) రాబోతోం దంటూ కొన్ని ప్రతీత శక్తులు ప్రచారం చేసుకుంటున్నాయి. అలాంటి వేవ్ కాని వేవ్, ఇంకా చెప్పాలంటే బలవంతంగా సృష్టించిన వేవ్ వచ్చిన ఉత్తరాదిలో గత పదేండ్ల నుంచి ఏం జరిగిందో మనకందరికీ తెలిసిందే. దళితులు, మైనారిటీలు, మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, 'హత్రాస్' ఘటనలతో ఆయా రాష్ట్రాలు అతలాకుతలమైన దృష్టాం తాలు అనేకం. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మారుస్తాం.. మనువాదాన్నే అమలు చేస్తామనే కాషాయదళ విన్యాసాలతో దేశం భీతిల్లుతోంది.

కమలాధీశులు అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్ల కాలంలో దేశంలో జరిగిన ఆర్థిక విధ్వంసం అంతా ఇంతా కాదు. కరోనా కరాళ నృత్యాలు చేసిన వేళ%ూ% ప్రజలను కర్కశంగా గాలికొదిలేసి, కార్పొరేట్లకు ఎర్రతివాచీ పరిచి, లక్షలాది కోట్ల రూపాయల రాయితీలిచ్చిన ఉదంతాలను మనం మరిచిపోరాదు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి నడ్డి విరిచాయి. ఈ భారాలకు తెలంగాణ ప్రజలు సైతం అతీతులు కారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలంటూ ఊదరగొట్టి%ూ% గద్దెనెక్కిన 'పరివార' ప్రముఖులు, ఆ తర్వాత దాని ఊసే మరిచారు. ఈ కోటాలో తెలంగాణకు ఒక్కటంటే ఒక్క ఉద్యోగమూ రాలేదు. రాష్ట్ర విభజన చట్టంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ తదితరాలు ఎప్పుడో గాలికి కొట్టుకుపోయాయి. వీటన్నింటినీ పక్కనబెట్టి మిత్రోన్%ూ% 'అచ్ఛేదిన్' అంటూ 'విశ్వగురు' చెప్పే మాటలకు, చెవిలో పెట్టే 'కమలం పూల'కు తెలంగాణ ప్రజానీకం పడిపోతారనుకుంటే అది తెలివి తక్కువతనమే అవుతుంది.

అయితే రానున్న ప్రమాదాన్ని మాత్రం మనం తక్కువ అంచనా వేస్తే అది తప్పులో కాలేసినట్టే. స్వయం కృతాపరాధాలు, అహంభావాలతో అతలాకుతలమై అధికారాన్ని పోగొట్టుకున్న 'గులాబీ' స్థానంలో ఇప్పుడు 'కమలం పువ్వు' వచ్చి చేరుతోందనే వార్తలు లౌకికవాదులను, అభ్యుదయ శక్తులను, మేధావులను, సామాజికవేత్తలను కలవర పెడుతోంది. ఇటీవల రాష్ట్ర రాజధాని నగరంలో నిర్వహించిన పలు సదస్సులు, సమావేశాలు, చర్చాగోష్ఠుల్లో వక్తలు ఇదే విషయాన్ని చెప్పి, ముంచుకొస్తున్న ముప్పు గురించి హెచ్చరించారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్థితిగతులు, ప్రజల జీవనప్రమాణాల గురించి కాకుండా మతాన్ని అడ్డం పెట్టుకుని ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం కాషాయ పార్టీ ప్రధాన పని. గతంలో పలు సందర్భాల్లో సమాధులు, శవాలు, శివలింగాలనే మాటలను విన్నాం. వాటిని వాడటం ద్వారా ఆ పార్టీ ఎన్నికల్లో లబ్ది పొందిన వైనాన్ని మనం చూశాం. మళ్లీ అలాంటి హెచ్చరికలే ఇప్పుడు వినబడు తున్నాయి. తెలంగాణలోని దక్షిణాదిన ఇలాంటి పప్పులుడక్కపోయినా, ఉత్తరాదిన మాత్రం ఆ ప్రమాదం లేకపోలేదు. అందుకే ఉగాది, రంజాన్లను సుహృద్భావ వాతావరణంలో జరుపుకుంటున్న మనం%ూ% అదే స్ఫూర్తితో ఇప్పుడు కమలం కుట్రలను తిప్పికొట్టాలి. జాగరూకతతో ఓటేయటం ద్వారా తెలంగాణలో దానికి స్థానం లేకుండా చేయాలి. అదే ఇప్పుడు మన ముందున్న అసలు సిసలు కర్తవ్యం.



ఎడిటర్: కె. సునీల్‌కుమార్

# కూటమి గెలుపే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. గోనె సంచులు ఇవ్వలేని మంత్రి పౌరసరఫరాల శాఖ చూస్తున్నారని విమర్శించారు. ధాన్యం అమ్ముకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. తణుకులో ఉన్న మంత్రి కారుమూరి రూ.850 కోట్లు టిడిఆర్ బాండ్లలో, పేదలకు ఇళ్ల స్థలాల్లో, కాకినాడ పోర్టుకు బియ్యం రవాణాలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

**మధ్యతరగతి ఉద్యోగులకు సహాయసహకారాలు**

కూటమి అధికారంలోకి రాగానే అసెంబ్లీలో తమ తొలి మాటలు మధ్య తరగతి ప్రజానీకంపైనే ఉంటాయని పవన్ కల్యాణ్ తెలిపారు. మధ్యతరగతి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దాదాపు రూ.70 వేల కోట్లు పోలీసులకు సంబంధించి టిఎ, డిఎ, సరెండర్ లీవుల సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం దోచుకుందని విమర్శించారు. తాను యువత కోసం పని చేస్తున్నానని, అందుకే పొత్తులో కొంత తగ్గాల్సి వచ్చిందని తెలిపారు. రైతులను ఏడ్పించిన వైసిపి ప్రభుత్వం ఈ ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోవాలన్నారు. పోలవరం పునరావాసం గురించి అడిగితే సదరు మంత్రి డ్యాన్సులు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తోట సీతారామలక్ష్మి, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు.

**జగన్ సింగిల్‌గా రావట్లేదు.. శవాలతో వస్తున్నారు: చంద్రబాబు**

నిడదవోలు: జెండాలు వేరయినా అజెండా ఒక్కటేనని, రాష్ట్రం కోసం త్యాగాలు చేసి.. కలిసి ముందుకొచ్చామని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. నిడదవోలు 'ప్రజాగళం' సభలో జనసేనాని పవన్, భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "జగన్ చేసిన విధ్వంసం, అప్పులకు రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. కొన ఊపిరిపై ఉన్న రాష్ట్రాన్ని ఎన్డీయే ఆక్సిజన్‌లా బతికిస్తుంది. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం. రాజధాని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకోవాలి. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అవసరం. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే శక్తి ఎన్డీయేకి ఉంది రాష్ట్రంలో ఒక్క రైతు అయినా బాగుపడ్డారా? పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చారా?వరద సాయం చేశారా? ఎక్కువ అప్పులు చేసిన రైతులు మన రాష్ట్రంలోనే ఉన్నారు. నిత్యావసరాల ధరలు పెంచారు. వైకాపా ఎమ్మెల్సీ తన డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారు. వైకాపా ప్రభుత్వం వస్తే అందరినీ చంపి డోర్ డెలివరీ చేస్తారు. జగన్ సింగిల్‌గా రావట్లేదు.. శవాలతో వస్తున్నారు. జగన్ గొడ్డలి వేటుకు బలి కానివారు ఉన్నారా? పింఛన్ల విషయంలోనూ శవరాజకీయాలు చేశారు. టికెట్లు ఇస్తామన్నా తీసుకోకుండా వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపీలు పారిపోతున్నారు.

**రైతును ఏడిపించిన ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవాలి: పవన్**

తణుకు: బూతులు తిట్టి, దాడులు చేసే మంత్రులు వైకాపా కేబినెట్‌లో ఉన్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబుతో కలిసి పవన్ పాల్గొన్నారు. రైతును ఏడిపించిన వైకాపా ప్రభుత్వం తుడిచి పెట్టుకుపోవాలన్నారు. "తణుకులో జనసేన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా వెనక్కి తగ్గాం. భాజపా కోసం అనకాపల్లి ఎంపీ సీటును వదులుకున్నాం. చంద్రబాబు కూడా తగ్గారు. రాష్ట్ర ప్రజల కోసమే ఇదంతా చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొనే పొత్తు పెట్టుకున్నాం. దోపిడీపై దృష్టి ఉన్న నేతలు ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారు? ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేశారు. మాట్లాడితే జగన్ క్లాస్ వార్ అంటారు. క్లాస్ వార్ అంటే అర్థం తెలుసా? డబ్బున్న వాళ్లు.. కష్టపడే వారిని దోచుకోవడం. 70వేల పోలీసు కుటుంబాలకు టీఏ, డీఏలు, సరెండర్ లీవ్స్ ఈరోజు వరకు ఇవ్వలేదు. పోలీసుల శ్రమశక్తిని కూడా దోపిడీ చేసే వ్యక్తి జగన్. ఇలాంటి వ్యక్తికి మరోసారి అవకాశం వస్తే ఏం జరుగుతుందో ఆలోచించండి.

**చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి కావాలి..**

వైకాపా నేతలు దోచుకున్న డబ్బుతో.. పక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టుకున్నారు. ఇక్కడ పెట్టినా కనీసం యువతకు ఉపాధి దొరికేది. ధాన్యంలో మొలకలు వచ్చాయని రైతు ఏడుస్తుంటే.. ఇక్కడి మంత్రి బూతులు తిట్టారు. ఎంత అహంకారం. జనసైనికుల ఒంటిపై పడిన దెబ్బ ఇంకా మర్చిపోలేదని ఈ మంత్రిని హెచ్చరిస్తున్నా. జగన్ అహంకారాన్ని తుడిచిపెట్టే రోజులు వస్తాయి. ఐదు కోట్ల మందికి ఒకరిద్దరు సరిపోరు.. 3 పార్టీల బలం కావాలి. కేంద్రం సహాయ సహకారాలు రాష్ట్రానికి కావాలి. నాలుగు దశాబ్దాలుగా ఒడిదొడుకులు ఎదుర్కొన్న నాయకుడు చంద్రబాబు. ఆయన అనుభవం రాష్ట్రానికి అవసరం. ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు బాగుండాలనే కొంత తగ్గాను. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలుసు" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## బాబుది బోగస్ రిపోర్ట్..

# జగన్‌ది ప్రొగ్రెస్ రిపోర్ట్..

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు.

**చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు**

"ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయి" అని సీఎం జగన్ మండిపడ్డారు.

**జాబు రావాలంటే ఫ్యాను రావాలా.. లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా?**

"చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా?. చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా?. జాబు రావాలంటే ఎవరు కావాలి?. జాబు రావాలంటే ఫ్యాను రావాలా.. లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా?. అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. గతంలో రైతుకు ఏమీ చేయని చంద్రబాబు..



ఇప్పుడు మేలు చేస్తాడట. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రొగ్రెస్ రిపోర్ట్. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబే. 'కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు.

**రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదు**

'రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు.. విడిపించాడా? రైతులకు సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.. మనం వచ్చాక రైతన్నకు తోడుగా ఉన్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతున్నకు తోడుగా ఉన్నాం. రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదు" అని సీఎం జగన్ పేర్కొన్నారు. "ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ. 13,500 ఇచ్చాం. పగటిపూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పాం రూ.64 వేల కోట్లతో ధాన్యం సేకరణ చేపట్టాం. ఏ సీజన్‌లోని ఇన్‌పుట్ సబ్సిడీని ఆ సీజన్‌లోనే ఇస్తున్నాం. సున్నా వడ్డీకే రుణాలిచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం" అని సీఎం జగన్ వివరించారు.

**ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది**

"వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి. వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది. తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## గుర్తుతెలియని ప్రచార హోర్డింగ్‌లపై ఈసీ నిషేధం

పేరు, చిరునామా లేకుండా ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు లేదా బ్యానర్‌లను ముద్రించడం లేదా ప్రచురించడాన్ని నిస్సందేహంగా నిషేధిస్తున్నట్లు ఈసీ తెలిపింది. పార్టీ, అభ్యర్థి ప్రచారం కోసం ఇచ్చే ప్రకటనలు, వ్యతిరేకంగా ఇచ్చే ఎలాంటి ప్రకటనపై అయినా చిరునామా లేకపోతే నిషేధం వర్తిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీ లేదా ప్రభుత్వం ప్రకటనలకు సంబంధించి ప్రభుత్వ ఖజానా ఖర్చుతో విడుదల చేసే రాజకీయ ప్రకటనలను కూడా ఈసీ నిషేధించింది.

## ఏపీ రాజధానిపై స్పష్టత లేదు

హోదాలో ఆయన రాసిన లేఖను.. ప్రధాని కార్యాలయం ఆర్‌బీఐకి పంపించింది. దీంతో రిజర్వు బ్యాంకు అధికారులు ఆ లేఖకు సమాధానమిచ్చారు. రాజధాని విషయం తేలనందునే కార్యాలయం ఏర్పాటు చేయలేదని వీరాంజనేయులుకు ఆర్‌బీఐ లేఖ పంపింది. ఏపీ రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని ఆర్‌బీఐ అధికారులు అందులో సమాధానమిచ్చారు. దీనిపై జాస్తి వీరాంజనేయులు ఆగ్రహం వెలిబుచ్చారు. "2016లోనే అమరావతిలో ఆర్‌బీఐకి అప్పటి తెదేపా ప్రభుత్వం 11 ఎకరాలు కేటాయించింది. కేంద్రప్రభుత్వ మ్యాప్‌లో ఏపీ రాజధానిగా అమరావతిని గుర్తించింది. పార్లమెంట్ సాక్షిగా కూడా అమరావతి రాజధాని అని ప్రకటించింది. అయినా, ఆర్‌బీఐ అధికారులు ఏపీ రాజధాని ఏదో తెలియదన్నట్టు సమాధానమివ్వడం దారుణం" అని వ్యాఖ్యానించారు.

## 500 ఏళ్ల తర్వాత జన్మస్థలంలో శ్రీరామ నవమి ఉత్సవాలు

సినీ, రాజకీయ ప్రముఖులే కాకుండా అంతర్జాతీయ ప్రముఖులు కూడా హాజరు అయిన విషయం తెలిసిందే. ఇక బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినప్పటి నుంచి దేశ నలుమూలల నుంచి శ్రీరాముని ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు.

## అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

తీసుకొని విచారించగా.. ఏప్రిల్ 15 వరకు జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ప్రస్తుతం ఆయన తిహాడ్ జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో తన అరెస్టును సవాల్ చేస్తూ మధ్యంతర ఉపశమనం కల్పించాలని కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఇటీవల విచారణ జరిపిన దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం మంగళవారం తీర్పు వెల్లడించింది. అది వ్యతిరేకంగా ఉండటంతో కేజ్రీవాల్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## మసీదులు ముస్తాబు నేడు రంజాన్



ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండుగకు అంతా సిద్ధమైంది. సుమారు నెలరోజుల పాటు కఠిన నిబంధనలతో ఉపవాస దీక్షలో పాల్గొన్న ముస్లింలు గురువారం రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను ఇంటింటా ఘనంగా జరుపుకోనున్నారు. గల్ఫ్‌దేశాల్లో మంగళవారం నెలవంక దర్శనమివ్వడంతో బుధవారం రంజాన్ జరుపుకున్నారు. మరుసటి రోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తమ భక్తి భావాన్ని చాటుకోనున్నారు. గణపవరం పెద్ద మసీదులో విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. రంజాన్‌మాసం హృదయ సంస్కరణకు దోహదపడే మాసంగా ముస్లింలు తమ హృదయాల్లో అల్లాను నింపుకుని ప్రార్థనలు చేస్తారు. మహ్మద్ ప్రవక్త హజరత్ మహ్మద్ ఏడాదిలోని 12 మాసాల్లో ఒక మాసం సానుభూతి చూపాలని వేడుకున్నారు. ముఖ్యంగా హిందువులను కూడా ఈ పండుగకు ఆహ్వానించి పసందైన వంటకాలు వడ్డిస్తారు. సర్వమత సమ్మేళనానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. ఈద్ నమాజ్ ముందే ముస్లింలు ఫిత్రా చెల్లిస్తారు. ధనిక,పేద అనే తేడా లేకుండా ఫిత్రా చెల్లించాలి. స్థితిమంతులు తాము సంపాదించిన దానిలో తోచినంత పేదవారికి దానం చేయడం వలన అల్లా ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆ కుటుంబం ఉంటుందని నమ్మకం. ఈద్గాకి వెళ్లేటప్పుడు ఒకదారి తిరిగి వచ్చేటప్పుడు మరోదారిలో రావడాన్ని ఉత్తమంగా భావిస్తారు. నమాజ్ ముగిసిన తరువాత ఇమామ్ ఉపదేశాన్ని ఇస్తారు. దీక్షలో ఆటంకం లేకుండా ముగిస్తే అల్లాకు కృతజ్ఞతలు తెలుపుతూ నమాజ్ చేస్తారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల




అమరావతి గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ బుధవారం ప్రకటించింది. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. జులై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జరగనుందని తెలిపింది. 1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. గత ఏడాది డిసెంబర్ 7న గ్రూప్ -2 నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఏడు వారాల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలీను ఏపీపీఎస్సీ ప్రకటించింది . రాష్ట్ర వ్యాప్తంగా 899 పోస్టులకి గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 4,04,037 మంది అభ్యర్థులు గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 92 వేల మంది క్వాలిఫై అయ్యారు.

# ఆధునిక యుగ తధాగధుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే

**కొత్తపేట ఏప్రియల్ 10. విశ్వం వాయిస్ న్యూస్.**

రాష్ట్రపిత మహాత్మా జ్యోతిరావు ఫూలే 198 జయంతి. ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే నాకు గురువులు' అని భారత రాజ్యంగా నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని ఫూలే సూచించారు. ఆ సూచనను డా. అంబేద్కర్ మనస్ఫూర్తిగా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో ఫూలే నాకు గురువని ఆయన అన్నారు. భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారు. తల్లితండ్రులు గోవిందరావు ఫూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు ఫూలే. మాలి కులంలో పుట్టిన ఫూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య వర్గాల అహంకరానికి గురయ్యారు. పీష్వాల పాలనాకాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశు వులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. ఫూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చింది. జ్యోతిరావు ఫూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని వర్గాలవారు ఫూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన ఫూలే తండ్రి చదువుని మద్యలో మాన్పించారు. అవి భాల్యవివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల



వయస్సులో ఫూలే సావిత్రిభాయిని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం ఫూలే తన చదువును కొనసాగించేరు. ఆ రోజుల్లో ఒక ఆధిపత్య వర్గం వారి వివాహానికి ఫూలే వెళ్లారు. ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య పెద్దలు యాగి చేశారు. ఫూలే రాకతో తమ వర్గం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారు. ఈ విషయం జ్యోతిరావు ఫూలే అవమానంగా భావించారు. మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి ఫూలే స్ఫూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు ఫూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని, ప్రజలను చైతన్యం చేయుటకు ఫూలే సంకల్పించారు. శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని ఫూలే పిలుపునిచ్చారు. పూణే నగరంలో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారు. సావిత్రిభాయి ఫూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు. మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు ఫూలే కుటుంభంపట్ల కొన్ని వర్గాల వారు పలు ఆంక్షలు విధించారు. అయిన ఫూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు ఫూలేని ఘనంగా సన్మానించారు. ఫూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని ఫూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా ఫూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. 'రైతు కోరడా' అనేది ఫూలే మరో గ్రంథం. "శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యము లోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారని ఫూలే మహాశయుడు వివరించారు. 'సత్యశోధక సమాజాన్ని' అనే సంస్థను స్థాపించి సత్య ధర్మాన్ని ఫూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు ఫూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే జీవితం అధర్స, స్ఫూర్తిదాయక గ్రంధం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు ఫూలే జీవితం, కృషి నుంచి స్ఫూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతావిలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో ఫూలే జీవితాన్ని పాఠ్యాంశ్యముగా ఉంచాలని ఫులేవాదులు కోరుతున్నారు. ఫూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సామజిక సాధికారత దినొత్సవంగా' ప్రకటించి అధికారకంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా ఫూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన ఫూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఫూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు ఫూలేని మహారాష్ట్ర వాసులు 'రాష్ట్రపిత'గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు 'మహాత్ముడని' తమ మనసుల్లో నిలుపుకున్నారు. మహనీయుడు ఫూలే గార్ని స్మరించండి. ఆదర్శమూర్తి ఫూలే జీవితం ఆచరణీయం. ఫూలే జయంతి సందర్భంగా అందరం జోహార్లు పలికి మహనీయున్ని స్మరిద్దాం.

# కోతుల బెడద నుండి ప్రజలను కాపాడండి

**- సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

**డోన్, విశ్వం వాయిస్ దినపత్రిక:**



డోన్ పట్టణంలో కోతుల దాడులతో ప్రజలు అల్లాడిపోతు అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరేత్తి నట్టు వ్యవహారిస్తున్నారని సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు అనంతరం ఆయన డోన్ పట్టణంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతు డోన్ పట్టణంలో కోతులు విచ్చలా విడిగా తిరుగుతూ ప్రజలను భయబ్రాంతులకు గురువుతూ కోతులు కరుస్తున్నాయని అధికారులకు విన్నవించు కున్న అధికారులు స్పందించకపోవడం చాలా విడ్డురంగా ఉందన్నారు అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్న వెంటనే కోతుల బెడద నుండి వెంటనే ప్రజలను కాపాడాలని లేని తరుణంలో అక్కడి ప్రజలతో సంబంధించిన కార్యాలమందు ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు...

# ఉచిత వైద్య ఔషధ సేవా శిబిరం నిర్వహించిన బీఎంపీలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఉగాది పర్వదిన సందర్భంగా ది ఎపి స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాజమహేంద్రవరం నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక మంగళవారపు పేటలోని నగర గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ సోమాలమ్మ అమ్మ వారి ఆలయం వద్ద ఉచిత వైద్య ఔషధ సేవా శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు లంక సత్యనారాయణ పాల్గొన్నారు. రాష్ట్ర సంఘ గౌరవ సలహాదారులు ఆకాశం గౌరీష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కె ఇమామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి గౌరీ శంకరరావు తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షకార్యదర్శి పి సత్యనారాయణ ,డి రాంబాబు, టి సూర్యకృష్ణ, నగరశాఖ అధ్యక్షులు వేజండ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వాళ్లే వర ప్రసాద్ బాబు, కోశాధికారి వి శివ శంకర్, వి. ఉమామహేశ్వరి, పి. శివ కుమారి, పి మహాలక్ష్మి, జిజెఎం క్రిస్టియానా, డి మేరీ, కె కృష్ణవేణి, అనాస ఆదినారాయణ, జివి రమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 265 మంది భక్తులకు వైద్య సేవలు అందించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన తోట పవన్ కుమార్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా**

సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో వానపల్లి పోసియ్య సతీమణి వానపల్లి అక్కమ్మ, గాడి బుజ్జయ్య నానమ్మ గాడి పెంటమ్మ, పుట్టా రంగారావు, నార్ని పుష్పావతి ఇటీవల స్వర్గస్తులైనారు. నేడు పెదకార్యం కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను, వంగలపూడి గ్రామంలో కొమ్మరికురుగు శ్రీను, ఆలం నాగేశ్వరరావు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుమారుడు ఆలం చిన్న, వారి కుటుంబసభ్యులను జనసేన పార్టీ యువజన నాయకులు తోట పవన్ కుమార్ పరామర్శించారు. సీతానగరం మండలం సింగవరం గ్రామంలో నాగోతు లచ్చయ్య గారికి ఇటీవల ప్రమాదంలో కాలికి గాయమైందని తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు..

# విద్యా బాల మందిర్ హైస్కూల్ మొరార్జీ దేశాయ్ 29 వ వర్ధంతి నివాళులు



**కొత్తపేట ఏప్రియల్ 10. విశ్వం వాయిస్ న్యూస్**

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ భారత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 29 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ ఆర్ అనురాధ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆమె మాట్లాడుతూ 1896 ఫిబ్రవరి 29న గుజరాత్ రాష్ట్రంలో బల్సార్ జిల్లాలో భీదేలీ గ్రామంలో మొరార్జీ దేశాయ్ జన్మించారు. జనతా పార్టీని స్థాపించి 1977 నుండి 1979 వరకు భారత దేశానికి నాలుగో ప్రధానిగా పనిచేసారు.ఈయన మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి. ఈయన విద్యాబ్యాసం ముంబాయిలో విల్సన్ యూనివర్సిటీలో చేసారు. ఈయనకు భారతరత్న అవార్డు, నిషాన్– ఈ– పాకిస్థాన్ అవార్డులు అందుకున్నారు.ది స్టోరీ ఆఫ్ లైఫ్ అనే గ్రంధాన్ని రచించారు. గొప్ప దార్శనికుడు గా, సుపరిపాలన దక్షుడుగా, గొప్ప మేధావిగా పేరు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు బాబ్జీ, శ్రీనివాస ,హుస్సేన్, సుధాకర్, శ్యామల, విద్యార్థులు పాల్గొని నివాళు లు అర్పించారు.

# దళిత సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశ్వంవాయిస్-అమలాపురం రూరల్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా స్థానిక ఎర్ర వంతెన దిగువ సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న బుద్ధ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్ నందు దళిత సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.కోనసీమ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్. కారెం రవితేజ మరియు విజయ మెడికల్ సెంటర్ అధినేత డాక్టర్అంబేద్కర్ రతన్ బెనర్జీ గంటా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు.25 మంది యువత రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్లే మేము స్థాయిలో ఉన్నామని,పదిమందికి సేవ చేస్తున్నామన్నారు. మీరు కూడా బాగా చదువుకుని మంచి స్థాయిలో నిలబడి అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మీ యువతకే ఉన్నదని తెలియజేశారు.అనంతరం కొంకాపల్లి హరి మనోహర మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో దళిత సేన అధ్యక్షుడు మెండి డేవిడ్ అంబేద్కర్, పినిపే రవికుమార్, వాకపల్లి హరీష్, సాపే రమేష్, బత్తుల శీను, ధోనిపాటి నవీన్, చిత్రపు జయరాజ్, బొంతు ఉమా, గోసంగి సంతోష్,కాశి శ్రీహరి,తానంకి వసంత కుమార్, మాదే విజయ్ కుమార్,అశోక్ నటరాజ్, ధోనిపాటి వంశి,జంగా నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచార వాహనాలను ప్రారంభించిన ఉమ్మడి అభ్యర్ధి ఆనందరావు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

గురువారం సాయంత్రం అమలాపురం గడియారం స్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభకు నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ విచ్చేయచున్నారని ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆకుల బుజ్జి కోరారు. తాను ఏర్పాటు చేసిన ప్రచార వాహనాలను జెండా ఊపి జనసేన, తెలుగుదేశం, బిజేపి ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారన్నారు.

# అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జయహెూ బిసి సదస్సు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం నియోజకవర్గం రూరల్ మండలం వన్నె చింతలపూడి, గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య అధ్యకృతన అమలాపురం అసెంబ్లీ టీడీపీ,జనసెన,బీజేపీ (ఎన్. డి.ఎ) కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జయహెూ బిసి సదస్సు కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు మాట్లా డుతూ చంద్ర బాబు నాయు డు అధికారం లోకి రాగానే బీసీలకు 50 సంవత్స రాలకే పెన్షన్ అన్నా రు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి , జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి ,రాజులపూడి భీముడు, నడింపల్లి అర్జున్ వర్మ,, యనమదల లక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, యేరుబండి వెంకటేశ్వరరావు, దంతులూరి వాసురాజు,జనసేన నాయకులు లింగోలు పండు, బాలయోగి, కొప్పుల మానస టిడిపి, జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజల సిద్ధం..

**- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ**

**- పెనుగుదురులో బీసీపేట నుంచి టీడీపీ, జనసేనలోకి భారీగా చేరికలు**

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**

ముఖ్యమంత్రి జగన్ సిద్ధం అంటున్నాడని, ప్రజలు మాత్రం ఆయన్ను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ శాసనసభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని పెనుగుదురు గ్రామంలో బుధవారం గ్రామపెద్దలు రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచర్రావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కొప్పిశెట్టి శ్రీను, పెంకే మల్లేశ్వరరావు, కొప్పిశెట్టి భవన్నారాయణ, మేడిశెట్టి రమణ, నరాల వీరబాబు, చింతాకుల వెంకన్న బాబు వారి అనుచరులతో సుమారు 150 మందితో కలిసి టీడీపీ, జనసేనలో చేరారు. వారికి నానాజీ, సత్తిబాబు, అనంతలక్ష్మీలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండారు మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అరాచక పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలు ప్రజలకు ఎంతో కీలకమని, కూటమి గెలుపు ప్రజలకు అవసరమన్నారు. కులం, మతం ముఖ్యం కాదు, ప్రజలు ముఖ్యమన్నారు. భావితరాల భవిష్యత్తును నిర్ణయించేది ఈ ఎన్నికలే అని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేనఅభ్యర్థి నానాజీని గెలిపించుకోవాలని కోరారు. ప్రజల తీర్పుపైనే అందరి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ నాయకులు రెడ్డిపల్లి భాస్కర్, కోన అవినాస్, పబ్బినీడి వెంకట్రావు, బండారు వెంకటేశ్వరరావు




(ఇంజనీర్), దేవి శ్రీను, ఊబా ఏడుకొండలు, పులపకూర శుభ మహేష్, మట్టపర్తి కొండ, దాసరి వీరబాబు, వై సుకుమార్, మేడిశెట్టి శివ, మద్దూరి స్వామి, ముద్రగడ రమేష్, భోగిరెడ్డి కొండబాబు, గంగాధర్, కొమిరిశెట్టి నర్సింగరావు, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, కంటే సత్తిబాబు, పెనుమర్చి రవి, దెయ్యాల నూకరాజు, అనుసూరి చిన్నా, చింతాకుల శ్యాం కుమార్, గుబ్బల తాతీలు, కొప్పిశెట్టి తిరుపతిరావు, వాసంశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో మార్వాడీ యూనివర్శిటీ బ్రాంచి ప్రారంభం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

దేశంలోనే ప్రతిష్టాత్మక యూనివర్శిటీలలో 23వ స్థానంలో నిలిచి, నేక్ ఎంకలిగిన మార్వాడీ యూనివర్శిటీ బ్రాంచిని స్థానిక ఎవి అప్పారావు రోడ్డులోని బైబిల్ ప్లేస్ ఎదురుగా ఉన్న రత్న అపార్ట్మెంట్స్ ఫ్లాట్ నెం సి3, ఫస్ట్ ఫ్లోర్లో మంగళవారం ప్రారంభించారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఈ యూనివర్శిటీ కార్యాలయాన్ని కంప్యూటర్ అప్లికేషన్ డీన్ ఫ్యాకల్టీ డాక్టర్ ఆర్ శ్రీధరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధరన్ మాట్లాడుతూ తమ యూనివర్శిటీలో ఇంజనీరింగ్, బిజినెస్ మేనేజ్మెంట్, నర్సింగ్, అగ్రికల్చర్ వంటి కోర్సులతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. క్యాంపస్‌లో 10 వేలమంది విద్యార్థులు చదువుతున్నారని, 52,53 దేశాల నుండి ఇక్కడికి విద్యార్థులు వచ్చి చదువుతున్నారని తెలిపారు. ఇంజనీరింగ్ మూడో సంవత్సరమే ఉద్యోగం



సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ యూనివర్శిటీలో సీట్ల కొరకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల విద్యార్థులు ఈ బ్రాంచి నందు సంప్రదించవచ్చని తెలిపారు. ఎపి, తెలంగాణా ఇన్చార్జి మహదేవ్ నాయుడు మాట్లాడుతూ తమ మార్వాడీ యూనివర్సిటీ తక్కువ ఫీజుతో అత్యుత్తమ విద్యను అందిస్తుందన్నారు. ఈ స్థాయి యూనివర్శిటీలలో ఏడాదికి రూ.5 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తారని, అయితే తమ యూనివర్శిటీలో కేవలం లక్ష పైన మాత్రమే ఫీజు ఉంటుందన్నారు... చదువుకుంటూనే పంపాదించే అవకాశం కల్పిస్తుందన్నారు. ఒక సెమిస్టర్ లేదా ఒక ఏడాది ఇతర దేశాల్లో చదువుకొనేందుకు యూరప్ దేశాలలోని వివిద యూనివర్శిటీ లతో స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ద్వారా ఉచితంగా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 1500 మంది వరకు విద్యార్థులు ఈ యూనివర్శిటీని ఎంపిక చేసుకుంటున్నారని తెలిపారు. రాజమండ్రి కార్యాలయం హెడ్ నందం రాజు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన మార్వాడీ యూనివర్శిటీలో చదుకోవాలనుకొనే విద్యార్థులు తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ వినయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

## - 200 మంది పేద రెడ్డి సోదరీమణులకు చీరలు పంపిణీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం స్థానిక పేపర్ మిల్ మెయిన్ గేటు ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ సాయి కళ్యాణ



మండపంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి సౌజన్యంతో రాజమహేంద్రవరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం నగరానికి చెందిన యోగా గురువు కే.ఎన్.వి. శ్రీధర్ రెడ్డి మరియు తనయుడు కార్తీక్ రెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు బుక్కులో చోటు సంపాదించిన సందర్భంగా శ్రీధర్ రెడ్డి మరియు కార్తీక్ రెడ్డికి రాజమహేంద్రవరం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్యులు కర్రి రామారెడ్డి ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదర, సోదరీమణులు అందరూ ఒక చోట సమావేశమై ఈ విధంగా ఉగాది వేడుకలు జరుపుకోవడం మరియు రెడ్లలో ఘనత సాధించిన వారికి సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ యోగా గురువు కె.ఎన్.వి. శ్రీధర్ రెడ్డి మరియు వారి తనయుడు కార్తీక్ రెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు సంపాదించి రెడ్డి సోదర సోదరీమణులు ఉత్తేజపరిచారని రెడ్లందరూ ఏదో ఒక రంగంలో మంచి కృషిచేసి ఈ విధంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించాలని ఆకాంక్షించారు. టీ.కే. విశ్వేశ్వర రెడ్డి సౌజన్యంతో



మానసిక వైద్య నిపుణులు కర్రి రామారెడ్డి మరియు తూర్పుగోదావరి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి చేతుల మీదుగా సుమారు 200 మంది పేద రెడ్డి సోదరీమణులకు చీరలు పంపిణీ చేసినారు.తనంతరం ఉగాది పచ్చడి, పులిహార, బూరెలు ప్రసాదంగా ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ కోట రెడ్డి, కన్నబాంబ గుడి చైర్మన్ దుంప చంద్రారెడ్డి, యోగా గురువులు పతంజలి మరియు సత్తిరెడ్డి, యోగ కాలేజీ ప్రిన్సిపాల్, డి.వి. రెడ్డి, కల్లి అప్పల రెడ్డి ,బొదిరెడ్ల అప్పారావు రెడ్డి, దుర్గా రెడ్డి, రామకృష్ణారెడ్డి, మరియు రెడ్డి సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# మంచి జరిగిందంటేనే ఆదరించండి

- జనమే మా బలం.. జగనన్నకే మళ్లీ పట్టం
- దొంగలంతా ఏకమై కూటమి కట్టారు
- ప్రజా కోర్టులో శిక్ష తప్పదు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కన్నబాబు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** "మంచి జరిగిందంటేనే ఆదరించండి.. రాష్ట్రంలోని దొంగలందరూ ఏకమై కూటమి కట్టారు.. ప్రజా కోర్టులో ఈ దొంగలంద రికీ తగిన శిక్ష పడక తప్పదు..జగనన్నకే మళ్లీ పట్టం కట్టడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు" అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్న బాబు స్పష్టం చేశారు. బుధవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం కాకినాడ రూరల్ పరిధిలోని కరప మండలం కొరుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొరుపల్లి శ్రీ షిర్డీసాయి బాబా, శ్రీ సీతారాముల వారి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించి అనంతరం ప్రధాన రహదారుల మీదుగా జెడ్ బావారం, గొడ్డటిపాలెం, అరట్లకట్ల వరకు ప్రచారం సాగింది. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఎమ్మెల్యేగా తనను, పార్లమెంట్ అభ్యర్థి సునీల్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన ముఖ్యమంత్రి దేశంలో మొత్తం మీద ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. తెలుగుదేశం నేత చంద్రబాబు కుటిల రాజకీయాలకు కాలం చెల్లిందని 2019 ఎన్నికల్లోనే రుజువైందన్నారు. టీడీపీ తీసుకొచ్చిన ఒక్క మంచి సంక్షేమ పథకాన్ని చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. బాబు ఎన్నికల హామీలను ఓటు హక్కు లేని వారు కూడా నమ్మరన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయఢంకా మోగించడం, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ పాట్నీడి భీమేశ్వరరావు, మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, మాజీ సర్పంచ్ మారెళ్ల వెంకటరమణ, ఏఎంసీ వైస్ చైర్మన్ అనచర్ల పార్వతి, మండల యూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు, కొరుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అప్పాడ మంగరాజు, సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు, పెంకే శ్రీనివాస్, అప్పాడ అప్పలరాజు, ఎస్ లక్ష్మీనారాయణ, కోలా శ్రీనివాస్, దేవి శెట్టి సూర్య ప్రకాష్, తిమ్మిరి శెట్టి గణేంద్రుడు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ నాయులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ మార్గదర్శకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పూర్తి అవగాహన పెంచుకోవాలి..

- ఉపాధి హామీ పథకం కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించండి..
- తాగు నీటి పరీక్షలు ప్రతి వారం సక్రమంగా నిర్వహించాలి..
- క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన జిల్లా కలెక్టర్ జె.నివాస్



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్** మండల స్థాయి అధికారులు ఎన్నికల ప్రక్రియ మార్గదర్శకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ జె.నివాస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎన్నికల సిబ్బందికి నియోజకవర్గం వారిగా నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు, ఎంసీసీ కేసుల నమోదుబీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీల సంఖ్య పెంపు, కొత్త పనులు గుర్తింపు, ప్రతిపాదనలు, అమృత్ సరోవర్ పనుల పురోగతిబీ తాగు నీరు సరఫరా, పరీక్షలు వివరాలు నమోదు, జల్ జీవన్ మిషన్ పనులు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ జె.నివాస్.. జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవో, ఏపీవో, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి జరిగే నియోజకవర్గస్థాయి శిక్షణ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మండల స్థాయి అధికారులు ఎన్నికల మార్గదర్శకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవగాహన పెంపొందించు కోవాలన్నారు. అదేవిధంగా ఎంసీసీ కేసుల నమోదు పై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు ఇది మంచి సీజన్ కనుక నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కూలీల సంఖ్య పెంచి, పనులు ఎక్కువగా చేపట్టాలన్నారు. మండల స్థాయిలో కొత్త పనులు గుర్తించాలన్నారు. ఇందుకు తహసీల్దార్, ఎంపీడీవో, సర్వే, ఏపీవో బృంధంగా ఏర్పడి సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రధానంగా ఫారం పాండ్, అమృత్ సర్వోవర్, రూఫ్ వాటర్ హార్వే స్టింగ్ స్ట్రక్చర్ వంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. క్రమంగా మంచినీరు ట్యాంకులకు క్లోరినేషన్ ప్రక్రియ చేయించాలన్నారు. తాగు నీటి నమోనాలు సేకరించి, ప్రతివారం పరీక్షలు నిర్వహించాలన్నారు. వాటి వివరాలు ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులలో భాగంగా పూర్తైన ఆరు పనులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని వెంటనే వీటిని వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్యబీ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్లు దాఖలు విషయంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది

- ఎన్నికల విధుల్లో సిబ్బంది ద్వారా ఫారం 12 స్వీకరణ
- రూరల్ నియోజక వర్గ ఆర్వో కార్యాలయం ప్రత్యేక ఏర్పాట్లు
- ఏప్రియల్ 22 వ తేదీ వరకు స్వీకరణ
- జేసి రూరల్ ఆర్వో తేజ్ భరత్

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** బుధవారం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం, రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలక్టర్ ఎన్.తేజ్ భరత్ జేసి ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికలు-2024 కి సంబంధించి నామినేషన్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించడం, ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సంబంధించిన వివరాలు పై అధికారులకి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భం గా, రాజమండ్రి రూరల్ నియోజక వర్గ ఆర్వో జెసి ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ రాజీకీయ ప్రతినిధులకు నామినేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. నామినేషన్ రోజున నామినేషన్ వేసే అభ్యర్థి తో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియ మీద ఎటువంటి సందేహాలు వున్నచో జెసి ఛాంబర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు సహాయం తీసుకోవాల్సింది గా, నమూనా నామినేషన్ల పరిశీలన చేయవలసినదిగా తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియ ను సరైన విధము గా పాటిస్తున్నారో లేదో తెల్సుకోవ డానికి ప్రతినిధులకు చెక్ లిస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేశారు. కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది అని తెలియ చేశారు. అభ్యర్థి, ప్రతిపదన చేసిన వ్యక్తి, మరో ముగ్గురు మాత్రమే ఆర్వో గదిలోకి అనుమతించడం జరుగుతుందనీ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు - 2024లో భాగంగా ఇతర పోలింగ్ అధికారి (ఓపీఓ) మరియు మైక్రో అబ్జర్వర్గా తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేయడానికి రాజమహేంద్రవరం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఫారం 12 సేకరణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలిపారు. . కాబట్టి, 51-రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన ఇతర పొలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ ఫారం 12 దరఖాస్తుతో పాటు వారికి జారీ చేసిన డ్యూటీ ఆర్డర్ కాపీతో పాటు ఓటరు గుర్తింపు కార్డు కాపీ, ఆర్డర్ కాపీ మరియు ఆధార్ కాపీని సమర్పించాల్సి ఉంటుందనితెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేకరణ కేంద్రంలో ఏప్రియల్ 22 వ తేదీ సదరు వివరాలు నేరుగా అందచెయ్యలని తేజ్ భరత్ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి ఎన్ వీ బి ఎన్ ఆచారి, టీడీపీ జి. సత్యనారాయణ , సీపీఎం కె. రామకృష్ణ, వైసిపి చెల్లుబోయిన నరేన్, ఒంటెడ్డి వి వి సత్యనారాయణ, రూరల్ తహశీల్దార్ వై. కె. వి. అప్పారావు, కడియం తహశీల్దార్ బి. రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య , డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.



# పొట్టిలంక చెక్ పోస్ట్ ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## ఎస్పి విధుల్లో సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి.. కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** చెక్ పోస్టులు వద్ద విధులను నిర్వర్తించే వివిధ శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం కడియం మండలం పొట్టి లంక చెక్ పోస్ట్ ను ఎస్పి పి. జగదీష్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడం లో చెక్ పోస్టులు వద్ద విధులను నిర్వర్తించే అధికారులు, సిబ్బంది జవాబుదారీ తనం కలిగి ఉండాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించే క్రమంలో ప్రతి ఒక్క అంశం రికార్డు చెయ్యడం, రిజిస్టర్ లో ఆయా వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలనీ ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్, రెవిన్యూ, అటవీ శాఖ ఇతర శాఖల చెక్ పోస్ట్ లో బాధ్యతలు నిర్వహించే వారీ మధ్య సమన్వయం సాధించడం అత్యంత కీలకం అన్నారు. ఇప్పటి వరకు ఈ చెక్ పోస్ట్ వద్ద రూ. లక్ష 40 వేల రూపాయల సీజ్ చేసినట్లు చెక్ పోస్ట్ సిబ్బంది వివరాలు అందచేశారు.విధుల్లో సమయ పాలన ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి తనిఖి వివరాలు తప్పని సరి వీడియో రికార్డింగ్ చెయ్యలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ తెలియ చేశారు. తనిఖీల సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలియ చేశారు. స్నేహ పూర్వక విధానంలో బాధ్యతలు చేపట్టాలన్నారు. అనంతరం చెక్ పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న మూడు షిఫ్ట్ ల సిబ్బంది హజరు , రికార్డుల నిర్వహణ ను పరిశీలించి, తగిన సూచనలు చెయ్యడం జరిగింది.

# గ్యాస్ బండ పేలి హోటల్ దగ్ధం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలం పశ్చిమ గోనగుడెం గ్రామంలో మాజీ సర్పంచ్ మేడిశెట్టి రామచంద్రరావు హెూటల్లో గ్యాస్ బండ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఇటువంటి ప్రమాదం లేదు. దీంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జాం జరిగింది. ఆస్తి నష్టం అంచనా తెలియవలసి ఉంది.

# కత్తిపూడిలో రూ. 3.77 లక్షలు స్వాధీనం...!

## సీతయ్యమ్మపేట కిన్ను ఫ్యూయల్స్ అజ్ఞానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** బీ హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలో డీలరుగా ఉన్న కిన్ను ఫ్యూయెల్స్ యజమాని సిహెచ్. పాల్ దేవ్ కాంత్ కు చెందిన రూ. 3.77 లక్షలను ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బుధవారం స్వాధీనం చేసుకున్నది. కిన్ను ఫ్యూయెల్స్ సిబ్బంది ఈ మొత్తం నగదును కత్తిపూడిలోని భారతీయ స్టేట్ బ్యాంకులో జమ చేసేందుకు మధ్యాహ్నం 1 గంట సమయంలో కత్తిపూడి - కాకినాడ జాతీయ రహదారిపై బ్యాంకు ముందుకు చేరుకోగానే వారిని ఆనంద్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేసింది. ఈ సమయంలో కిన్ను ఫ్యూయెల్స్ సిబ్బంది దగ్గర నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు, అధీకృత పత్రాలు, సిబ్బందికి కనీసం గుర్తింపు కార్డులు లేకపోవడంతో ఆ రూ. 3.77 లక్షలనూ ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం వెంటనే స్వాధీనం చేసుకున్నది. ఈ నగదుకు కాకినాడ ప్రభుత్వ ధనాగారంలో జమ చేస్తామని, తగిన ఆధారాలు చూపి నగదును విడిపించు కోవాలని కిన్ను ఫ్యూయెల్స్ సిబ్బందికి అధికార బృందం సూచించింది. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం విధించిన పౌర ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలు సమయంలో రూ. 50,000 లు, ఆ లోపు నగదును మాత్రమే ఎటువంటి ఆధారాలు లేకుండానే పౌరులు తమ వెంట నిరభ్యంతరంగా ఉంచుకోవచ్చు. రూ. 50,000 లు నగదుకు మించి సొమ్ములకు ఏ ఆధారం లేకుండా ఆరుబయట ప్రాంతాల్లో పౌరులు తమ వెంట కలిగి ఉండ కూడదనే నిబంధనలు అమలులో ఉన్నాయి. అయితే ఈ నిబంధనలను ఉల్లంఘించడంతోనే ఈ నగదును స్వాధీనం చేసుకున్నారు. రూ. 50,000 లకు మించి నగదు రూపంలో వెంట తీసుకుని వెళ్లరాదని, ఆయా సందర్భాల్లో ఖచ్చితంగా తగిన ఆధారాలను తనిఖీ బృందాలకు చూపాల్సి ఉంటుందనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి డా. కృతికా శుక్లా లోగడ ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ : సతీష్ కుమార్ ఐపిఎస్



**కాకినాడ సిటీ : విశ్వం వాయిస్ న్యూస్** రాబోవు సార్వత్రిక ఎన్నికలు-2024 దృష్టిలో పెట్టుకుని, కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపిఎస్., కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గముకు సంబందించిన స్ట్రాంగ్ రూమ్ %ఁ% కౌంటింగ్ కేంద్రాలయొక్క భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో కాకినాడ పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్ బారికేడ్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలి, కేంద్ర సాయుధ దళాలను, ఇతర సాయుధ బలగాల పోలీసులను ఏ విధంగా ఉపయోగించాలి, లోకల్ పోలీసులు చేత ఎక్కడ బందోబస్తు ఏర్పాటు చేయాలి అనే విషయాలను పరిశీలించారు. ది.13.05.2024న ఎలక్షన్ ముగిసిన తరువాత స్ట్రాంగ్ రూమ్ కి ఈవీఎం బాక్సులను తీసుకువచ్చే బస్సులను ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏ విధంగా జేఎన్టీయూ నకు తీసుకురావాలి, తదితర వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి .స్ట్రాంగ్ రూమ్ లు, చుట్టుపక్కల ప్రాంతాలను, ప్రధాన మార్గాలను పరిశీలించి, రక్షణ పరంగా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని ఏ.ఆర్., అదనపు ఎస్పీ కి ఆదేశాలు జారీచేసారు జేఎన్టీయూ కళాశాలలోని భవనాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను, సిసి కెమెరాల ఏర్పాటు మరియు ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసినారు. ఇతర శాఖల సమన్వయంతో కౌంటింగ్ కేంద్రాలను త్వరితగతిన సిద్దం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అదనపు ఎస్పి పరిపాలన ఎం. జె. వి .భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏఆర్ .బి. సత్యనారాయణ, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డా. కె. హనుమంతరావు, సర్పవరం సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, టూ టౌన్ సిఐ నాగేశ్వరరావు నాయక్, ట్రాఫిక్ సిఐ ఎన్. రమేష్, చైతన్య కృష్ణ, ఇతర అధికారులు ఎస్పీ వెంట ఉన్నారు.





# ఓటు అడిగే హక్కు టీడీపీకి లేదు..

**- రాజమండ్రిని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసిన వైసీపీదే ఘన విజయం - కడుపుమంటతో టీడీపీ దుష్ప్రచారం - నిందారోపణలు చేస్తే..నడిరోడ్డుపైనే నిలదీస్తాం - సుశిక్షితులైన సైనికుల మాదిరిగా వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తాం - మేమంతా సిద్ధం సభలో వైసీపీ నేతలు,కార్యకర్తలు ముక్త కంఠంతో ప్రకటన**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** అభివృద్ధి అంటే భరత్..భరత్ అంటే అభివృద్ధి అని, రాజమండ్రి నగరంలో ఓటు అడిగే హక్కు ఒక్క భరత్ కే ఉందని, టీడీపీకి లేనే లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని సెంట్రల్ జైల్ రోడ్డు హెూటల్ మంజీర కన్వెన్షన్ హాల్ లో సిటీ వైఎస్సార్ సీపీ నిర్వహించిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమంలో ఆ పార్టీ ప్రముఖులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, వార్డు ఇన్చార్జులు, పార్టీలోని వివిధ విభాగాల బాధ్యులు విశేషంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాస్ చంద్రబోస్, తోట త్రిమూర్తులు, రాష్ట్ర బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి విచ్చేశారు. సభలో వైసీపీ నేతలు, కార్యకర్తలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో వైసీపీ విజయం ఖాయమని, గెలుపు కోసం కాదు..అత్యధిక మెజారిటీ కోసమే కష్టపడాలన్నారు. రాజమండ్రి నగరం ఎంపీ భరత్ వల్లే సర్వాంగ సుందరంగా తయారైందని, ప్రతిపక్ష నేతలే ఈ విషయాన్ని అంగీకరించి భరతన్నను అభినందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్ళి ధైర్యంగా ఓటు అడిగే హక్కు మన వైసీపీకే ఉందన్నారు. గతంలో ఇక్కడ ఒకే కుటుంబం నుండి మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా 16 సంవత్సరాల పాటు రాజకీయ పదవులు పొంది రాజమండ్రి నగరానికి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. రాజమండ్రి నగర ప్రతిష్ఠ మసక బారేటట్లు చేశారన్నారు. దశాబ్దన్నర కాలం అభివృద్ధిని కుంటుపరిచి రాజమండ్రి నగరాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. 2014లో టీడీపీ ఎంపీగా మురళీమోహన్, 2019లో సిటీ ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి భవానీ నగరానికి చేసిన ఒక్క మంచిపని కూడా లేదన్నారు. ఇప్పుడు మళ్ళా ఎమ్మెల్యే భవానీ భర్త నగరాన్ని ఊడబొడిచేస్తానని..ఓటు వేయమని ప్రజల వద్దకు వచ్చి కాళ్ళావేళ్ళా పడుతున్నాడని అన్నారు. అసలు ఆయన భార్య, ఎమ్మెల్యే భవానీ ప్రజలకు గత మూడు సంవత్సరాల నుంచి కనబడకుండా ఎందుకు, ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆమె ప్రజలకు, నగరానికీ ఏదో మంచి చేస్తారని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటే గెలిచిన తరువాత ఒక్కసారి కూడా కనబడకుండా రాజకీయ పదవిని అనుభవించారని, ఇది నయవంచన కాదా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజలంతా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపితే ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రజల కోసం అహెూరాత్రులు శ్రమించింది మన ఎంపీ భరతన్న అన్నారు. ఇంటింటికీ రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు తలుపు తట్టి మరీ అందించారన్నారు. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు, నగర సమస్యలు పరిష్కరించింది ఎంపీ భరతన్న అన్నారు. ఎంపీగా కేంద్రంతో తలపడి రాజమండ్రి నగరాభివృద్ధికి అత్యధిక నిధులు తెచ్చింది మన ఎంపీ భరతన్న అన్నారు. నగరంలో మోరంపూడి జంక్షన్ వద్ద మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందంటే ఎంపీ భరత్ వల్లనే అని, కంబాల చెరువు అభివృద్ధి, గ్లో గార్డెన్, ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, దేవీ చౌక్ నుంచి లాలా చెరువు వరకూ ప్రధాన రహదారిని స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి చేసింది ఎంపీ భరతన్నే అన్నారు. విమానాశ్రయం అభివృద్ధి పనులకు రూ.370 కోట్లు, రైల్వే స్టేషనును ఇంటిగ్రేటెడ్ రైల్వే స్టేషను గా అభివృద్ధికి రూ.260 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతి తెచ్చింది ఎంపీ భరతన్న అని చెప్పారు. రాజమండ్రి నగరంలో 40 వేల నిరుపేద కుటుంబాలకు మన ఎంపీ భరత్ ఇళ్ళ స్థలాలిచ్చి ఒక చరిత్ర సృష్టించారని అన్నారు. ఇలా ఎంపీ భరతన్న చేసిన అభివృద్ధి పనులు గురించి ఎన్నో చెప్పుకోవచ్చునని, మరి టీడీపీ నేతలు ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని చెప్పగలరా అని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు చేయలేని టీడీపీ నేతలకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. తమతో టీడీపీ నేతలు ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని, మా సవాల్ ను స్వీకరించే దమ్మూ ధైర్యం టీడీపీ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. ఎంపీ భరత్ అభివృద్ధి పనులు ప్రజల కోసం చేయడం లేదని, ప్రతీ పనిలో 25 శాతం కమీషన్ తీసుకుంటున్నారని నిందారోపణలు టీడీపీ ఆదిరెడ్డి వాసు చేశారని, నిరూపచమంటే నీళ్ళు మింగుతున్నాడని కార్యకర్తలు ఎద్దేవా చేశారు. చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచే కాదు..ఊరు విడిచి వెళ్ళిపోతానని మా నాయకుడు భరత్ ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరినా సమాధానం లేదన్నారు. ఆదిరెడ్డి వాసుకు బుకాయింపు, బెదిరింపులు తప్పిస్తే మరింకేమీ చేత కాదన్నారు. ప్రతిపక్షాలు ఎటువంటి ఆరోపణలు చేసినా తాము తీవ్రంగా ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నామని, రాజమండ్రి ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ ను గెలిపించే వరకూ అహరహం శ్రమించి సరికొత్త రికార్డు సాధించి, రాజమండ్రి సిటీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తామని వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రకటించారు. పార్టీ అంటే తల్లి లాంటిదని, తల్లిని ఎవరు నిందించినా..పల్లెత్తు మాట అన్నా సహించేది లేదని హెచ్చరించారు. మాటకు మాట జవాబివ్వడానికి సిద్ధమేనని ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలకు అల్టిమేటం జారీ చేశారు. సింగిల్‌గా జగనన్నను ఎదుర్కొనే సత్తా లేక బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి గుంపులు గుంపులుగా వస్తున్నారని..ఇది హీరోయిజమ్ కానే కాదన్నారు. ఎంతమంది ఎలా వచ్చినా నేను సిద్ధం అంటూ జగనన్న సింగిల్‌గా ఎన్నికలలో తలపడుతున్నారే అదీ నాయకుడి లక్షణం, హీరో అంటే రాష్ట్రంలో జగనన్న, రాజమండ్రిలో భరత్ అన్న అంటూ కార్యకర్తలు స్పష్టం చేశారు. ఈ సభలో డీసీసీబీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు, అజ్జరపు వాసు, పాలిక శ్రీనివాస్, నందెపు శ్రీనివాస్, బర్రే కొండబాబు, వాసంశెట్టి గంగాధర్, దాసి వెంకట్రావు,నక్కా శ్రీనగేష్, సప్పా ఆదినారాయణ, బొంతా శ్రీహరి, మాజీ కార్పొరేటర్ ఈతకోట బాపన సుధారాణి,పెంకె సురేష్ కుమార్, జిల్లా వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు అడ్వకేట్ హాసన్ , అడ్వకేట్ రాజు,రాజమండ్రి మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సంకిస భవానీ ప్రియ,సుధా మాధురి పాల్గొని ప్రసంగించారు.

## నల్లా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్లో నందు బోజనాలు ఏర్పాటు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

ట్రస్ట్ చైర్మన్ నల్లా పవన్ కుమార్ ఈ రోజున అమలాపురం గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి నందు హాస్పిటల్ సూపర్ వైజర్ శంకరరావు చేతుల మీదుగా 150 మంది హాస్పిటల్ కి వచ్చే ఓపి పేషెంట్ లకు మరియు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నల్లా పవన్ మాట్లాడుతూ హాస్పిటల్ సుపరెంటైండెంట్ శంకరరావు ప్రతినెల 9 వ తేదీన ఓపీ పేషెంట్ లకు స్కాన్ లు తీస్తామని వారికి భోజన ఏర్పాట్లు చేయమని అడిగారు అని ఆరోజు కూడా ఏర్పాటు చేయుటకు సానుకూలంగా వున్నామని ఆయన అన్నారు. గత మూడు నెలలుగా ప్రతి నెలా మొదటి లేక రెండవ బుధవారం భోజన ఏర్పాట్లు చేస్తున్నామని, సూపరింటెండెంట్ కోరిక మేరకు ప్రతినెలా 9 వ తేదీన కూడా భోజన ఏర్పాట్లు చేస్తామని నల్లా పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి అరవింద్, అయ్యల భాషా, నాగ సుధా కొండ,సలాది నాగేశ్వరరావు, ఏ.ఆర్.టి హాస్పిటల్ డాక్టర్ స్రవంతి,డాక్టర్ రత్నమణి, డేటా మేనేజర్ మరియు ఏ.ఆర్.టి సిబ్బంది, చేంజస్ విహాన్ సంస్థ కో ఆర్డినేటర్ సందీప్ మరియు సిబ్బంది, హాస్పిటల్ అధికారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలు జరుపుకున్న ముస్లింలు

### భక్తి ప్రభక్తులతో రంజాన్ పండుగ



**అమలాపురం టౌన్**

**విశ్వం వాయిస్ న్యూస్**

ముస్లింల ఆరాధ్యమాసమైనటువంటి రంజాన్ మాసంను భక్తి ప్రభక్తులతో జరుపుకున్నారు అమలాపురం మున్సిపాలిటీ 12వ వార్డు ముజఫర్ సందు లో గల ఇస్నాఅసరి మసీదులో అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ యొక్క ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రపంచ శాంతి కొరకు ప్రార్థించారు పాలస్తీనా మీద ఇజ్రాయిల్ జరుపుచున్న అమానుష అనైతిక దాడులను ఆకృత్యాలను అంతమం దించాలని అలాగే రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతియుత వాతావరణం ఏర్పడాలని ఆ దేవుని సన్నిధిలో ప్రార్థించి వేడుకున్నారు 30 రోజుల కఠిన ఉపవాస దీక్షలు చేసి నెలవంక చూసిన అనంతరం ఉపవాస దీక్షలు విరమించారు ఈ మాసంలో సాధ్యమైనంత వరకు పేద ప్రజలకు దానధర్మాలు చేస్తూ పేదవారి యొక్క ఆకలి బాధలను తెలుసుకొనుటకు ఆ అల్లా కఠిన ఉపవాసాలను మా మీద ఖరారు చేసాడు అని ఒరిస్సా నుండి వచ్చిన మత గురువు హైదర్ అలీ గారు తమ యొక్క ప్రార్థన సందేశంలో పేర్కొన్నారు ప్రపంచం శాంతితో వర్ధిల్లాలని రాబోయే కాలంలో అందరూ కుల మత భేదం లేకుండా సుఖ సంతోషాలతో విరజిల్లాలని ఆ అల్లాను కోరి ప్రార్థించారు మసీదు ధర్మకర్త మహమ్మద్ ని సార్ హుస్సేన్ మరియు కార్యదర్శి కరార్ హుస్సేన్ భక్తులకు కావలసిన సకల సౌకర్యాలు మసీదు వద్ద కలుగజేసి ప్రతిరోజు ఒక భక్తుని తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తూ రంజాన్ పండుగను విజయవంతంగా నిర్వహించి అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పవన్, మాజీ సీఎం చంద్రబాబు రాకతో

# ట్రాఫిక్ మళ్లింపు

**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కల్యాణ్ అంబాజీపేట మండలం మాచవరం గ్రామంలో గణపతి హెూటల్ నకు ఎదురుగా జరుగు తెలుగుదేశం, జనసేన, భారత జనతా పార్టీ ఉమ్మడి సమావేశము నిమిత్తము వస్తున్న సందర్భంలో సాయంత్రం 3.00 గంటలనుండి 6.00 గంటల వరకు ఈ క్రింది విధముగా ట్రాఫిక్ ను మళ్ళించడమైనది. కొత్తపేట డి.ఎస్.పి కేవి రమణ అంబాజీపేట ఎస్సై కె .చిరంజీవి , ఒక ప్రకటనలో తెలిపారు . పి గన్నవరం వైపు నుండి అమలాపురం వెళ్ళు వాహనాలును మాచవరం నుండి చిరతపూడి, అవిడి, ముక్కామల వైపునుండి అమలాపురంనకు దారి మల్లించటమైంది. బోడసుకుర్రు బ్రిడ్జి నుంచి పి గన్నవరం, కొత్తపేట వెట్కపు వెళ్ల వాహనాలు బేతాళస్వామి గుడి నుండి మెట్ల కాలనీ మీదుగా మాచవరంకు దారి మళ్లించడం అయింది. అమలాపురం నుండి పి. గన్నవరం వెళ్ళు వాహనాలు గంగలకుర్రు మలుపు నుండి ముక్కామల , అవిడి మీదుగా దారి మళ్లించడం అయింది .
కొత్తపేట ,అయినవిల్లి వైపు నుండి వచ్చు వాహనాలు... అయినవిల్లి, ముక్కామల నుండి వచ్చు వాహనాలు ముక్కామల అవిడి వైపు నుండి పి గన్నవరం వైపు మీదుగా వెళ్ళవలెనని తెలిపారు.





**పార్కింగ్ ప్రదేశాలు :**

చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ మీటింగ్ కు వచ్చు పార్టీ కార్యకర్తలుకు ఈ క్రింది విధమైన పార్కింగ్లో కేటాయించడం కేటాయించడం అయినదని తెలిపారు
పి.. గన్నవరం వైపు నుండి వచ్చు వాహనాలకు
రాజోలు, పి గన్నవరం నుండి అంబాజీపేట మీటింగ్ వచ్చు వారు మాచవరం పంచాయతీ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవలెను.
అమలాపురం వైపు నుండి వచ్చు వాహనాలకు
అమలాపురం వైపు నుండి వచ్చే వాహనాలు గంగలకుర్రు మలుపు వద్ద గల దొమ్మేటి వెంకట్రావు యొక్క కొబ్బరి తోటలో కార్లు, ద్విచక్ర వాహనంలు పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.
బోడసకుర్రు వైపు నుండి వచ్చు వాహనాలకు
బొడసకుర్రు వైపు నుండి అంబాజీపేట మీటింగ్ వచ్చి వాహనాలు సాయి కృష్ణ తల్లి పిల్ల హాస్పిటల్ పక్కనగల ఖాళీ స్థలంలోలి పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.
కొత్తపేట ,అయినవిల్లి వైపు నుండి వచ్చు వాహనాలకు కొత్తపేట వైపు నుండి మీటింగ్ నకు వచ్చు వాహనములకు అంబాజీపేట బస్టాండ్ ఎదురుగా జి ఎస్ ఆర్ లే అవుట్ నందు పార్కింగ్ చేయవలసినదిగా తెలిపారు.
బుధవారం సీఐ డి. ప్రశాంత్ కుమార్ , డి.ఎస్.పి కెవి రమణ , అంబాజీపేట ఎస్సై కె చిరంజీవి పార్కింగ్ ప్రదేశాలను , మీటింగ్ జరుగు ప్రదేశాలను సందర్శించారు. యువత మోటారు బైకులపై సైలెన్సర్ తీసి నడిపిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అద్దంపల్లి గ్రామ వాలెంటర్ల రాజీనామా



**విశ్వం వాయిస్ రామచంద్రపురం:** నియోజకవర్గం కె గంగవరం మండలం అద్దంపల్లి గ్రామ సచివాలయం పరిధిలో అద్దంపల్లి వట్రపూడి విలాస గంగవరం పరిధిలో పనిచేస్తున్న 11 మంది గ్రామ వోలెంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి తమ రాజీనామా పత్రాన్ని కె గంగవరం మండల ఎంపీడీఓ కి అందజేశారు.అనంతరం అద్దంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతపల్లి లక్ష్మీ వెంకటరమణ.మరియు మండల వైస్ ఎంపీపీ దూడల నాగేశ్వరరావు (చినబాబు) ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజక వర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పిల్లి సూర్య ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిసి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పిల్లి సూర్యప్రకాష్ గెలిపించడానికి తమ క్లస్టర్ పరిధిలో గ్రామంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా అమలుచేసిన సంక్షేమ పథకాల వల్ల కల్గిన లబ్ధిని రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి, అదేవిధంగా ప్రతిపక్షాలు చేసున్న నిరాధార గ్లోబల్ ప్రచారాలు తిప్పి కొట్టి ప్రజలకు వాస్తవాలు వివరించడానికి గాను శయ శక్తుల కృషి చేసి ఈ నియోజకవర్గంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే గా సూర్యప్రకాష్ గెలిపించడానికి అద్దంపల్లి గ్రామంలో రెండు పోలింగ్ బూత్ లలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కి మెజార్టీ రావడానికి కృషి చేస్తామని సూర్యప్రకాష్ తెలిపారు.ఈసందర్భంగా రాజీనామా చేసిన గ్రామ వాలెంటర్లును పిల్లి సూర్యప్రకాష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో యర్రపోతవరం సర్పంచ్ పిల్లి రాంబాబు,డీసీఎంస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు,అద్దంపల్లి మాజీ సర్పంచ్ చింతపల్లి వెంకటరమణ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కుందూరు మాజీ సర్పంచ్ పంపన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవటం గ్రామంలో వైసీపీ పార్టీ బలోపేతం

**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం**





నియోజక వర్గం కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో జనసేన పార్టీ నుండి మండల కన్వీనర్ వనుం ఈశ్వరరావు మరియు తన అనుచరులు, మహిళలు భారీ ఎత్తున జనసేన నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ మరియు ముమ్మి డివరం నియోజకవర్గం పితాని బాలకృష్ణ,నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రావు, సమక్షంలో సూర్య ప్రకాష్ వైసీపీ పార్టీ కండువా కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో జగనన్న పాలన కోసం మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని, నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు మళ్ళీ అందించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సొమ్మును దోచుకున్న దోపిడీ పార్టీని ఇంటికి సాగనంపుదాం

## మాజీ ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

పేదల సంపదను దోచుకున్న దోపిడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి సంపద సృష్టించి ఆంధ్రప్రదేశ్ని అభివృద్ధి పదంలో నడిపించే చంద్రన్న ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమడి కొండబాబు బుధవారం స్థానిక 30 వ డివిజన్ నందు మెయిన్ రోడ్డు, గోల్డ్ మార్కెట్ సెంటర్, మసీద్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో పన్నులు, అధిక ధరలతో పేదల రక్తం జలగల్లా పీల్చి వైసిపి ప్రభుత్వం దోచుకున్నారని, వైసిపి పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని, రాష్ట్ర పరిస్థితుల దృశ్యా సంపదను సృష్టించే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆస్తులను, ప్రజాధనాన్ని, పాటు పకృతి వనరులను కూడా అధికార పార్టీ నాయకులు దోచుకున్నారని, సొంత ప్రయోజనాల కోసం అక్రమ సంపాదన కోసం తప్ప నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన దాకులాలు లేవని,
వైసిపి దోపిడీ రాజ్యాన్ని అరికట్టి ప్రజల సొమ్మును కాపాడాలంటే వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి నరేంద్ర మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సారధ్యంలో చంద్రన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని వ్యాపారస్తులను కోరారు.
ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర





పావని తిరుమల కుమార్, గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, అమన్ జైన్, దంగేటి సతీష్, గ్రంధి దిలీప్, అద్దేపల్లి గంగరాజు, పాబోలు పున్నయ్య, వంకాయల కృష్ణ, మాదంశెట్టి నరేష్, సుబ్రహ్మణ్యం, ఆనంద్, నారాయణ, ప్రగళ్లపాటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఏప్రిల్ చివరి వారంలో - మే మొదటి వారంలో 10 వ తరగతి ఫలితాలు విడుదల

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

గతంలో తలెత్తిన ఇబ్బందులను అధిగమించి ఈ ఏడాది మూల్యాంకనం కేంద్రంలో గరిష్టంగా 900 మంది వేల్యూయేటర్లు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన ప్రారంభమైన పదో తరగతి మూల్యాంకనం ఏప్రిల్ 8వ తేదీతో పూర్తైంది. మార్చి 30వ తేదీతో పబ్లిక్ పరీక్షలు ముగిసిన విషయం తెల్సిందే. కేవలం వారం రోజుల్లోనే.. ఎస్ఎస్సీ బోర్డు పరీక్షల విభాగం ముందే ప్రకటించిన ప్రణాళిక మేరకు సోమవారంతో మొత్తం ప్రక్రియ పూర్తయినట్టు పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం వారం రోజుల్లో మూల్యాంకనం పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. 26 జిల్లాల్లో 25 వేలమంది ఉపాధ్యాయులు 47,88,738 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

**టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను..**

ఇక ఏపీ టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను కూడా ఏప్రిల్ చివరి వారంలో తేదా మే మొదటి వారంలో విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏపీ టెన్త్ పబ్లిక్ పరీక్షల 2024 ఫలితాలను www.sakshieducation.comలో చూడొచ్చు.

# నగరంలో టూరిజం అభివృద్ధి...

**రివర్ ఫ్రంట్ ఏర్పాటు మా ధ్యేయం**

- ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ సర్క్యూట్
- వైకాపా టూరిజాన్ని నిర్లక్ష్యం చేసింది
- వేలాది మందికి ఉపాధిని దూరం చేసింది
- మమ్మల్ని ఆర్థికంగా... మానసికంగా ఇబ్బందులు పెట్టి ఏడాదయ్యింది
- మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
తాము కూటమి అధికారంలోకి వస్తే నగరంలో టూరిజం అభివృద్ధి... గోదావరి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ %--% జనసేన %--% బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ మేరకు ఆయన ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటీవల ఆయన విడుదల చేసిన మ్యానిఫెస్టోని అంశమైన రాజమండ్రి టూరిజం హబ్‌పై డిక్లరేషన్ ప్రకటించి మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌తో గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తే వైకాపా పాలకుల నిర్లక్ష్యం వల్ల అవి వెనక్కి వెళ్లిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత గౌతమ ఘాట్, సరస్వతీ ఘాట్, పుష్కర్ ఘాట్‌లను పీవీ నరసింహారావు పార్కు మీదుగా అనుసంధానం చేసి, రివర్ ఫ్రంట్ అభివృద్ధి కృషి చేస్తామన్నారు. అయినవిల్లి, ద్వారకా తిరుమల, అన్నవరం, ద్రాక్షారామం ప్రసిద్ధ దేవాలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. రాజమండ్రిలో తొలి సారిగా వాటర్ స్పోర్ట్ అడ్వెంచర్ టూరిజాన్ని (పారా గ్లైడిరగ్, ఫ్లోటింగ్ బ్రిడ్జ్) అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే రాజమండ్రిని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. కాగా సాంస్కృతిక రాజధాని రాజమండ్రికి ఎంతో చరిత్ర ఉందని, చారిత్రాత్మక కట్టడాలు, దేవాలయాలు కలిగిన నగరమనాస&్నరు. ఆదికవి నన్నయ్య నడయాడిన, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి మహానుభావులు జన్మించిన నేలన్నారు. అటువంటి నగరాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. టూరిజాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇక్కడి నాయకత్వం లోపం కారణంగా టూరిజం వెనకుపడిపోయిందన్నారు. టూరిజం అనే పదాన్ని చాలా చులకనగా చూసిందని, దీనిపై జీవనం సాగిస్తున్న వేలాది కుటుంబాలకు ఉపాధి దూరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం లేక, పెంచిన పన్నులు, పెరిగిన నిత్యావసర ధరలతో టూరిజంపై ఆధారపడి జీవించిన వారు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గోదావరి వెంబడి ఉన్న ఘాట్లను వైకాపా నిర్లక్ష్యంగా వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఘాట్లను శుభ్రపరిచి, సుందరీకరణ చేస్తామన్నారు. అవినీతి తావులేకుండా, మంచి క్వాలిటీతో నిర్మాణాలు చేపడతామన్నారు. రాజమహేంద్రవరానికి దగ్గరగా ఉన్న మారేడుమిల్లి వంటి టూరిజం స్పాట్‌న్ను పోలీసుల సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం హయాంలో జరిగిన డ్రెజ్జింగ్ తప్పితే... వైకాపా ప్రభుత్వ హయాంలో జరగలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది టూరిజం హబ్‌గా మార్చి టూరిజం ఆపరేటర్లు, రెస్టారెంట్లు, చిరు వ్యాపారులకు ఉపాధి కల్పిస్తామన్నారు.

**మా కుటుంబంపై వేధింపులు జరిగిన ఏడాద్మెది :**
పార్టీ మారిపోయి వైకాపా జెండా పట్టుకోవాలంటూ తమ కుటుంబంపై తీసుకువచ్చిన ఒత్తిడికి తలొగ్గకపోవడంతో తమ కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేసి ఏడాది పూర్తయ్యిందని ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది సరిగ్గా ఉగాది రోజునే తమకు అన్ని రకాలుగా వేధింపులకు గురి చేశారని గుర్తు చేశారు. 70 ఏళ్లు దాటిన తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును ఆయన వయస్సును కూడా పట్టించుకోకుండా ఉదయం నుంచి రాత్రి వరకూ అలాగే కూర్చో పెట్టారని, ఆఖరికి చిన్న పిల్లవాడ్కెన తన తనయుడిని కూడా బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన సతీమణి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్లకూడదని, టీడీపీని వీడి వైకాపాలో చేరాలని ఎంతో ఒత్తిడి చేశారన్నారు. తమ అధినేతలు చంద్రబాబు, లోకేష్‌ల ఆండదండలు తమకు ఉన్నాయి కాబట్టి వైకాపా వారి ఒత్తిళ్లను పట్టించుకోకపోవడంతో తమను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టారన్నారు. మీడియా సమావేశంలో ఉమా మార్కండేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ యిన్నమూరి ప్రదీప్, టీడీపీ నగర కమిటీ కార్యదర్శి కిలపర్తి శ్రీను, కోశాధికారి శెట్టి జగదీష్, నగర ట్రేడర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి నిమ్మలపూడి గోవింద్, టీడీపీ నాయకులు నల్లం ఆనంద్, నాసా ట్రావెల్స్ అధినేత కర్రి సతీష్, స్వాతి హెూటల్ అధినేత సత్యనారాయణ, హరిత టూరిజం అధినేత భగవాన్ పాల్గొన్నారు.

## కాకినాడ మున్సిపల్ మాజీ చైర్మన్ కుటుంబసభ్యులను పరామర్శించిన యాళ్ల దొరబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
మాజీ కాకినాడ మున్సి పల్ చైర్మన్ మాజీ బీజేపీ నాయకులు జ్యోతుల సీతారామ మూర్తి గారు స్వర్గస్తు లైన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చిన బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు మోకా వెంకట సుబ్బారావు గనిశెట్టి వెంకటేశ్వరరావు మేకల సంటి జున్నూరు శ్రీహరి జ్యోతుల రాజా జ్యోతుల రాజేష్ పాల్గొన్నారు.

## రామచంద్రపురం గ్రామంలో జోరుగా పలివెల ఇంటింటా ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
సీతానగరం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి రాజానగరం నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల వీరబాబు ఇంటింటికి ప్రచారంలో జోరుగా సాగింది. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ప్రచారం జోరుగా సాగింది. గ్రామ ప్రజలు ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు. గ్రామంలో వున్న అనేక సమస్యలు పలివెలకు తెలియజేసారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఈ గ్రామం నందు డ్రైనేజీ వ్యవస్థ పారిశుధ్యం సరిగా లేదని ప్రజలు అనేక రోగాలకు గురి కావడం చాలా బాధాకరమని, ఎస్సీ కాలనీలలో అయితే మొత్తం ఇదే పరిస్థితని అన్నారు. స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని పేద ప్రజలకు విద్యా వైద్యం గృహ నిర్మాణాలు వడ్డీ లేని రుణం వచ్చే విధంగా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేగా గెలిపించినట్లైతే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందేలా చేయడం జరుగుతుంది అన్నారు.

## ఆర్యావటంలో వాసంశెట్టి సుభాష్ గ్రామ పర్యటన



**విశ్వం వాయిస్ న్యూస్:**
తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలోని ఎస్సీ పేటలో పర్యటించారు వాసంశెట్టి సుభాష్ సమక్షంలో గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఆర్యవటం గ్రామ ప్రజలు వాసంశెట్టి సుభాష్ తీన్మార్ డప్పులతో బాణాసంచాతో ఇంటింటికి తీసుకువెళ్లి మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు యువత పూలు చల్లుతూ గడపగడపకు తీసుకువెళ్లారు. ఆర్యావటం గ్రామంలో వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచ న్యాయాలతో కాంగ్రెస్ హామీ

**కాంగ్రెస్ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి పల్లంరాజు**



**కాకినాడ,సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
దేశంలోని వివిధ వర్గాలలో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచన్యాయలతో వారికి న్యాయం చేయనున్నట్లు ఏ ఎఐసిసి సభ్యుడు, కాకినాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లిపూడి మంగపతి పల్లంరాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐదు రకాల వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు పాంచ న్యాయ్ అనే కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం కాకినాడలోని స్థానికంగా హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఐదు వివిధ స్థాయి వర్గాల పథకాలకు సంబంధించి వివరించి ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయు పథకాల గురించి వివరించారు. సమాన, నారీ, రైతు, యువ, శ్రామిక న్యాయం వంటి ఐదు గ్యారంటీలను ఆయన వివరించారు. రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని అంతా అవినీతి, అక్రమాలు, కక్ష సాధింపులే ఈ ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించి విశ్వాసం పోగొట్టుకుందన్నారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా రంజక పాలన కాకుండా కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందుతుందన్నారు. బీజేపీ, వైకాపాలను ఓడించి కాంగ్రెస్కు పట్టం కడితే దేశం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి దేశం ఆర్థిక రంగంలో ముందు భాగంలో పయనిస్తుందని పల్లంరాజు పేర్కొన్నారు. అనంతరం ఐదు గ్యారంటీలకు సంబంధించి మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు.

ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయనున్న నీరుకొండ సత్యనారాయణ, మాదేపల్లి సత్యానందరావు, గేలం శ్రీనివాసరావు, చెక్క నూకాజీ బాబు, మారోతి శివ గణేష్, తుమ్మల దొరబాబు పిల్లి సత్యలక్ష్మిలను పల్లంరాజు పరిచయం చేశారు.

## బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం: ఎల్లపు బుల్లి రాజు



**ఏలేశ్వరం.ప్రత్తిపాడు. ఏప్రిల్ 9. విశ్వ వాయిస్ న్యూస్....**
బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లపు బుల్లి రాజు అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లి రాజు సీమాంధ్ర సంఘానికి రూ.ఐదు లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. అనంతరం బుల్లి రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీసీల మధ్య ఐక్యత పెంపొందించేందకు పాటుపడతానన్నారు. గ్రామ స్థాయి వరకు సంఘ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో తాను చురుకైన పాత్ర పోషించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకుల ముచ్చి అప్పలరాజు, ఒమ్మి గంగరాజు, ఎడ్ల వీరా స్వామి, కిలపర్తి శ్రీను, కోసూరి లక్ష్మీనారాయణ, అవ్వ ఆదినారాయణ, పెండ్యాల శివ శంకర్, శెట్టి వెంకన్న బాబు, మచ్చర్ల శ్రీను, స్వర్ణ పూడి కోటేశ్వరరావు, గీసాల రాజబాబు, దొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కోరుకొండలో భక్తి శ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో బుధవారం రంజాన్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో ఒక మాసం పాటు ఉపవాస దీక్షలు చేపట్టి, నేడు చంద్ర దర్శనం అనంతరం దీక్షలు విరమించనున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మసీదులో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయతగా అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. రంజాన్ వేడుకల్లో వైయస్సార్సీపి సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైయస్ఆర్ సీపీ నాయకులు తిరుమలశెట్టి సత్యనారాయణ, జిల్లా వక్ బోర్డు సభ్యులు షేక్ బిజిలాని, షేక్ బాషా, షేక్ బాబ్జి, పలువురు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పవన్ విజయంతోనే పిఠాపురం సమగ్రాభివృద్ధి ...!

**జనసేన క్రియాశీలక సమవేశ తీర్మానం**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
పిఠాపురం నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచుకోవాలంటే రాజకీయంగా బలమైన జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ను పిఠాపురం ఎమ్మెల్యేగా లక్ష ఓట్ల ఆధిక్యంతో గెలిపించు కోవడంతోనే సుసాధ్యం అవుతుందని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నుంచి ఉమ్మడిగా కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేయనున్న తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ను, అలాగే పిఠాపురం నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా పోటీ చేయునున్న జనసేన పార్టీ అధ్యక్షులు కోణెదల పవన్ కళ్యాణ్ ను గెలిపించు కోవడానికి, దుర్గాడ గ్రామ ఎన్నికల ప్రచారం, ఇతర విషయాలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూప కల్పనకు గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు కలిసి పార్టీ అంతర్గత సమావేశాన్ని జ్యోతుల శ్రీనివాస్ అధ్యక్షతన చేబ్రోలులోని హరేరామ్ గుడి సమీపంలోని జనసేన పార్టీ ఎన్నికల కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మట్లాడుతూ పిఠాపురం నగరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలంటే కుల, మతాలకు అతీతంగా శాసన సభ్యునిగా కోణెదల పవన్ కళ్యాణ్ ని గెలిపించు కోవాల్సిన కర్తవ్యం మన పిఠాపురం నియోజవర్గం ప్రజలు అందరిపైన ఉన్నది అన్నారు. రాబోయే రోజుల్లో ఈ 2024 ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాలను శాసించే వ్యక్తి కోణెదల పవన్ కళ్యాణ్ ఒక్కరేనని, పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో కీర్తించ బడుతున్నదని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రలోభాలకు లోబడి భీమవరం, గాజువాక నియోజవర్గాల ప్రజల్లా కాకుండా మనమందరం కూడా పవన్ కళ్యాణ్ పై అభిమానంతో ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాల్సిన కర్తవ్యం మన అందరి పైన ఉందని, అలా గెలిపించు కున్నట్లయితే మన పిఠాపురం నియోజవర్గం ఘనత దేశ స్థాయిలో, ప్రపంచ స్థాయిలో కీర్తించ బడుతుందని జ్యోతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంకా శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజమండ్రి గోదావరి నుంచి ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ ద్వారా పిఠాపురం నియోజకవర్గానికి పూర్తి స్థాయిలో సాగు నీటిని వినియోగించు కోవాలంటే పవన్ కళ్యాణ్ నే శాసన సభ్యునిగా ఎన్నుకొంటేనే రైత్వారీ సాగునీటి నీటి హక్కులు మనకు పూర్తి స్ధాయిలో సఫలం అవుతాయని శ్రీనివాస్ చెప్పారు. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సెజ్ పేరుతో కాలుష్య పరిశ్రమలు స్థాపితమై కాలుష్య వ్యర్థాలు సముద్రంలోకి వదిలి వేయడం వల్లన అక్కడ స్థానిక మత్స్యకార మిత్రులకు ఉపాధి కోల్పోతున్నారు. దీని కారణంగా అ ప్రాంతం కరువు ప్రాంతంగా మారిపోతోంది. కాబట్టి కాలుష్య రహిత పరిశ్రమలు అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి, సముద్రాన్ని కాలుష్యం నుండి కాపాడి, స్ధానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే పిఠాపురం శాసనసభ నియోజకవర్గం నుంచి పవన్ కళ్యాణ్ ని తప్పక అత్యధిక్యంతో ఎన్ను కోవలసిన కర్తవ్యం మనందరి పైన ఉందని వివరించారు. పిఠాపురం మున్సిపాలిటీని, గొల్లప్రోలు నగర పంచాయతీని సుందర నగరాలుగా తీర్చిదిద్దు కోవాలన్నా, పిఠాపురం పశువుల సంతను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచి పశువులు కొసం వచ్చే రైతులకు ప్రత్యేక వసతులు కల్పించు కోవాలన్నా కొణిదెల పవన్ కళ్యాణ్ ని పిఠాపురం శాసన సభ్యునిగాను, కాకినాడ పార్లమెంటు సభ్యుగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ని పిఠాపురం నియోజవర్గ ప్రజలు విజ్ఞతతో ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి గెలిపించు కోనేలా చేయాల్సి కర్తవ్యం మన పార్టీ శ్రేణులు అందరిపైన ఉందని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన గొల్లప్రోలు మండల కమిటీ సభ్యులు గొల్లపల్లి శివబాబు, శాఖ సురేష్, కీర్తీ చిన్నా, సఖినాల లచ్చబాబు, కొలా నాని, దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ కందా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.


## సీతానగరం మండల ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

**ఉగాది పురస్కారాలు అందచేసిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం గ్రామంలో జి.వి.కె కన్వెన్షన్ హాల్ నందు మాజీ ఏ.పీ.ఐ.ఐ.సి చైర్మన్ శీఘ్రాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సీతానగరం మండల ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 70 పైబడిన దంపతులకు జక్కంపూడి రాజా సన్మానం చేసి ఉగాది పురస్కారాలు అందజేశారు.

# స్మార్ట్‌ఫోన్ వాడేటప్పుడు ఈ చిట్కాలు పాటించండి.. మీ కళ్లను కాపాడుకోండి..



**విశ్వం వాయిస్ న్యూస్:** ఒకప్పుడు కంప్యూటర్, ల్యాప్‌టాప్ స్క్రీన్లను ఎక్కువసేపు చూడటం వల్ల కంటి సమస్యలు తలెత్తేవి. కానీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వాడే వారికి కూడా కంటి సమస్యలు

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్ వాడుతున్నారు. మన నిత్య జీవితంలో అదొక భాగంగా మారిపోయిందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇలా ఎక్కువ సమయం స్మార్ట్‌ఫోన్ వాడే వారు ఐ స్ట్రెయిన్‌తో బాధపడుతున్నారని పలు నివేదికల్లో వెల్లడైంది. ఇదిలా ఉండగా.. మనం ఏదైనా కొత్త స్మార్ట్‌ఫోన్ కొనేటప్పుడు అనేక విషయాలను చెక్ చేస్తాం.. బ్యాటరీ, పర్మార్ఫెన్స్, కెమెరా, స్టోరేజీ ఇలా అనేక ఫీచర్ల గురించి కంపేర్ చేసి మరీ కొంటుంటాం. అయితే స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే మీరు కొత్త ఫోన్ కొనేటప్పుడు లేదా పాత స్మార్ట్‌ఫోన్ రెగ్యులర్‌గా వాడుతుంటే మీ కళ్లకు సంబంధించి కొన్ని చిట్కాలను తప్పనిసరిగా పాటించాలి. అప్పుడే మీ కళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు. ఇంతకీ ఆ చిట్కాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**డిస్‌ప్లే విషయంలో..**

కొత్త స్మార్ట్‌ఫోన్ కొనేటప్పుడు, అది AMOLED లేదా Super AMOLED డిస్‌ప్లేతో వస్తుందో లేదీ చెక్ చేయండి. ఈ డిస్‌ప్లేలు %బాజణ% కంటే అధునాతనమైనవి. ఈ డిస్‌ప్లే మంచి బీమ్ పవర్ కలిగి ఉంటుంది. అంతేకాదు ఇవి తక్కువ బ్యాటరీని వినియోగించుకుంటాయి. ప్రస్తుతం దాదాపు అన్నీ కంపెనీలు %ూవీఊూజుణ% డిస్‌ప్లే స్మార్ట్‌ఫోన్లను విక్రయిస్తున్నాయి.

**స్క్రీన్ ప్రొటెక్టర్..**

ఎక్కువగా స్మార్ట్‌ఫోన్ వాడటం వల్ల నిద్రకు భంగం కలుగుతుందన్న విషయం మనలో చాలా మందికి తెలిసిన విషయమే. అయితే స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే కళ్లకు మాత్రమే కాదు.. నిద్రకు సంబంధించిన సమస్యలను పెంచుతుంది. అంతేకాదు ఈ స్మార్ట్‌ఫోన్ నుంచి వచ్చే బ్లూ లైట్ కూడా తలనొప్పికి కారణమవుతుంది. అందుకే స్క్రీన్ ప్రొటెక్టర్ లేదా బ్లూ లైట్ ఫిల్టర్‌ను ట్రై చేయండి.

**ఫాంట్ సైజ్ పెంచండి..**

స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వాడే వారి కంటిపై అధిక ఒత్తిడి పడుతుంది. మీరు వాడే స్మార్ట్‌ఫోన్‌లో బ్రైట్‌నెస్, టెక్స్ట్ సైజ్ కళ్లపై ప్రభావం చూపుతాయి. మీ స్మార్ట్‌ఫోన్‌లో ఈ సెట్టింగులను మార్చేందుకు అవకాశం ఉంటుంది. చిన్న సైజు టెక్స్ట్ మీ కంటిపై ఒత్తిడిని మరింత పెంచుతుంది. అందుకే వీలైనంత మేరకు మీ ఫాంట్ సైజ్ పెంచుకోండి. దీని వల్ల మీ కంటిపై కొంతమేరకు ఒత్తిడి తగ్గొచ్చు.

**ఇవి వాడండి..**

మీ స్మార్ట్‌ఫోన్‌ను రాత్రి వేళ లైట్లు ఆఫ్ చేశాక వాడటం మానేయండి. ఎందుకంటే దీని వల్ల కళ్లపై వేగంగా ప్రభావం పడుతుంది. వాస్తవానికి రాత్రి వేళలో కూడా కళ్లపై ఫోన్ లో నుంచి వచ్చే లైటింగ్ ఎక్కువ ప్రభావం చూపుతుంది. కాబట్టి మీ ఫోన్లో కచ్చితంగా నైట్ మోడ్ ఆన్ చేసుకోవాలి. ప్రస్తుతం వచ్చే చాలా స్మార్ట్‌ఫోన్లలో ఈ నైట్ మోడ్ ఆప్షన్ వస్తోంది. అలాగే రాత్రి వేళ ఫోన్ చూస్తూ చదవడం, రాయడం వంటివి పొరపాటున కూడా చేయకండి. ఎందుకంటే ఫోన్లో ఉండే బ్లూ లైట్ కంటి ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. అందుకే పైన చెప్పిన విధంగా బ్లూలైట్ ఫిల్టర్‌ను వాడండి.

# సమ్మర్‌లో ఈ పండ్లు తింటే కొలెస్ట్రాల్ కరుగుతుందట..

**విశ్వం వాయిస్ న్యూస్:**

శరీరంలో పెరిగిన కొలెస్ట్రాల్‌తో చాలా సమస్యలొస్తాయి. దీనిని కరిగించాలంటే సమ్మర్‌లో కొన్ని పండ్లు తినొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సరిలేని లైఫ్‌స్టైల్, సరిలేని డైట్ కారణంగా అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుంది. నేటి కాలంలో చాలా మందిలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది జిడ్డుగా కనిపించే కొవ్వులాంటి పదార్థం. కణాలను నిర్మించడానికి, కెమికల్స్ తయారు చేయడానికి, జీర్ణక్రియని మెరుగ్గా చేయడానికి ఇది అవసరం. కొలెస్ట్రాల్ మన లివర్ ద్వారా ఉత్పత్తి అవుతుంది. కొన్ని ఫుడ్స్ ఎక్కువగా తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్(%ూణూ%) రక్తనాళాలు, శాఖల లోపలి భాగంలో అతుక్కుని ఉండడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ కారణంగా గుండెజబ్బులు పెరుగుతాయి.



రెండోవది అధిక సాంద్రత కలిగిన లిపోప్రోటీన్(%ఎణూ%), ఇది రక్తంలో సులభంగా ప్రవహిస్తుంది. ఇది ఎక్కడ కూడా అతుక్కుకోకుండా ఉంటుంది. దీనిని మంచి కొలెస్ట్రాల్ అని పిలుస్తారు., అయితే, చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించాలనుకుంటే కొన్ని పండ్లు తీసుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

**చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఫ్రూట్స్..**

**పుచ్చకాయ..**



ఎండా కాలంలో పుచ్చకాయని తినడానికి చాలా మంచిది. ఇందులో 90 శాతం కంటే ఎక్కువగా నీరు ఉంటుంది. పెరిగిన ఎండల కారణంగా వీటిని చాలా మంది తింటారు. దీని వల్ల దాహం తీరుతుంది. ఇందులోని పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులోని లైకోపీన్ అనే పోషకం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి సాయ పడుతుంది. అలాగే, ఈ పండులో ఎక్కువగా ఫైబర్, తక్కువ కేలరీలు ఉండడం వల్ల బరువు పెరగకుండా తగ్గుతుంది.



**పైనాపిల్..**

పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో పాటు జీర్ణక్రియ పెరుగుతుంది. గుండె ఆరోగ్యం కూడా పెరుగుతుంది. రోజూకి కొన్ని పైనాపిల్ ముక్కలు తింటే దానిలో ప్రయోజనాలు అందుతాయి.

**కివీ..**

కివీ పుల్లగా ఉంటుంది. దీనిలోని గుణాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇందులోని పోషకాలు, కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ కూడా జీర్ణవ్యవస్థలోని కొలెస్ట్రాల్ కణాలతో బంధిస్తుంది. ప్రేగుల్లో ఉండకుండా చేస్తుంది. దీంతో రక్తప్రవాహంలోకి చేరకుండా చేస్తుంది. కివీ పండ్లని ఆహారంలో చేర్చుకుంటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**బొప్పాయి..**

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేసి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీనిలోనూ కరగని ఫైబర్ ఉంటుంది. రోజూ బొప్పాయి తింటే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీంతో వేసవి తాపం తగ్గుతుంది.



**సిట్రస్ ఫ్రూట్స్..**

నిమ్మ, నారింజ, మొసంబి వంటి సిట్రస్ ఫ్రూట్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సాయపడుతుంది. మన రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తుంది. అలాగే, ఈ జూస్‌ల్లో కరిగే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సాయపడుతుంది.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# రాజమహేంద్రవరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**- 200 మంది పేద రెడ్డి సోదరీమణులకు చీరలు పంపిణీ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం స్థానిక పేపర్ మిల్ మెయిన్ గేటు ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ సాయి కళ్యాణ మండపంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి సౌజన్యంతో రాజమహేంద్రవరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజమహేంద్రవరం నగరానికి చెందిన యోగా గురువు కే.ఎన్.వి. శ్రీధర్ రెడ్డి మరియు తనయుడు కార్తీక్ రెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు బుక్కులో చోటు సంపాదించిన సందర్భంగా శ్రీధర్ రెడ్డి మరియు కార్తీక్ రెడ్డికి రాజమహేంద్రవరం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్యులు కర్రి రామారెడ్డి ఘనంగా సన్మానం చేసినారు.

ఈ సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదర, సోదరీమణులు అందరూ ఒక చోట సమావేశమై ఈ విధంగా ఉగాది వేడుకలు జరుపుకోవడం మరియు రెడ్లలో ఘనత సాధించిన వారికి సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ యోగా గురువు కె.ఎన్.వి. శ్రీధర్ రెడ్డి మరియు వారి తనయుడు కార్తీక్ రెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించి రెడ్డి సోదర సోదరీమణులు ఉత్తేజపరిచారని రెడ్లందరూ ఏదో ఒక రంగంలో మంచి కృషిచేసి ఈ విధంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించాలని ఆకాంక్షించారు.



టీ.కే. విశ్వేశ్వర రెడ్డి సౌజన్యంతో మానసిక వైద్య నిపుణులు కర్రి రామారెడ్డి మరియు తూర్పుగోదావరి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి చేతుల మీదుగా సుమారు 200 మంది పేద రెడ్డి సోదరీమణులకు చీరలు పంపిణీ చేసినారు.తనంతరం ఉగాది పచ్చడి, పులిహోర, బూరెలు ప్రసాదంగా ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ వితరణ చేసినారు.

ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ కోట రెడ్డి, కన్నబాంబ గుడి చైర్మన్ దుంప చంద్రారెడ్డి, యోగా గురువులు పతంజలి మరియు సత్తిరెడ్డి, యోగ కాలేజీ ప్రిన్సిపాల్, డి.వి. రెడ్డి, కళ్లి అప్పల రెడ్డి ,బొదిరెడ్ల అప్పారావు రెడ్డి, దుర్గా రెడ్డి, రామకృష్ణారెడ్డి, మరియు రెడ్డి సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# ఈ సమ్మర్‌లో కుండలోని నీరు తాగితే లాభాలివే..

**విశ్వం వాయిస్ న్యూస్:**




సమ్మర్ వచ్చిందంటే చాలా మంది నీరు ఎక్కువగా తాగుతారు. మరీ ముఖ్యంగా చల్లగా ఉండే ఫ్రిజ్ నీరు తాగుతారు. అలా కాకుండా కుండలో నీరు తాగితే ఎలాంటి లాభాలున్నాయో తెలుసుకోండి.

నీరు ఆరోగ్యానికి చాలా మమంచిది. ఎంత నీరు తాగితే ఆరోగ్యానికి అన్ని లాభాలుంటాయి. అయితే, ఆ నీటిని తాగేటప్పుడు కూడా కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. చాలా మంది సమ్మర్‌లో చల్లగా ఉన్న ఫ్రిజ్ నీరు తాగేందుకు ఇష్టపడతారు. కానీ, అలా కాకుండా కుండలో నీరు తాగితే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

**మట్టి కుండలు..**

మట్టితో తయారైన మట్టికుండలు నీటిని నిల్వ చేయడానికి చాలా మంచివి. ఈ కుండల్లోని నీరు తాగితే ఎన్నో లాభాలున్నాయి. వీటి వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సాధారణంగా, ఫ్రిజ్ నీటిని తాగడానికి ఇష్టపడతారు. అలా కాకుండా కుండలో నీరు తాగితే ఏయే లాభాలున్నాయో తెలుసుకోండి.

**సహజంగానే చల్లగా..**




మట్టకుండలో నీరు సహజంగా చల్లబడుతుంది. రిఫ్రిజిరేటర్‌లో నీటి కంటే ఇది చాలా బెటర్. దీనిని తాగడం వల్ల వేడి చేయడం వంటి సమస్యలు రావు.

**జీర్ణ సమస్యలు రాకుండా..**



కుండలని బంకమట్టితో తయారు చేస్తారు. ఇది సహజంగానే ఆల్కలీన్ కాబట్టి, నిల్వ చేసిన నీటి %జూ౧% లెవల్స్ కంటే బ్యాలెన్స్‌గా ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు రావు. అంతేకాకుండా ఈ నీటిలో సహజ సిద్ధమైన ఖనిజాలు ఉంటాయి. కాబట్టి, ఈ నీటిని తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. దీని వల్ల బరువు తగ్గే అవకాశం ఉంది. మట్టికుండ నీటిలోని మలినాలను తొలగించి సూక్ష్మ జీవులకి వ్యతిరేకంగా పోరాడతాయి. మట్టికుండలో నీరు తాగితే అందులోని సహజ ఖనిజాలు ఉంటాయి. ఇందులో ఎలాంటి రసాయనాలు ఉండవు. దీని కారణంగా మట్టికుండలోని నీరు మన జీర్ణక్రియని మెరుగ్గా చేస్తాయి.



**ఒంట్లో వేడి తగ్గించడం..**


సాధారణంగా ఈ నీటిని తాగితే ఇందులోని సహజ ఖనిజాలు ఒంట్లో వేడిని తగ్గిస్తాయి. దీంతో వేడి వల్ల వచ్చే సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం, కంటి సమస్యలు, చికాకు, దురద వంటి సమస్యలు దూరమవుతాయి.

**గొంతునొప్పి..**

మట్టికుండ నీటిలో పోషకాలు, సహజ ఖనిజాలు మన బాడీలోని గాయాలను వేగంగా నయం చేస్తాయి. ఇది గాయాల వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్‌ని తగ్గిస్తాయి. వీటితో పాటు రిఫ్రిజరేటర్స్ వంటి గ్యాడ్జెట్స్ ద్వారా చల్లగా అయిన నీటి వల్ల గొంతు సమస్యలొస్తాయి. అలా కాకుండా ఈ మట్టి కుండలో నీటిని తాగితే గొంతు సమస్యలు దూరమవుతాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.


# ఈ లక్షణాలన్నీ ఉన్నాయా.. అయితే మైగ్రేన్ కావొచ్చు..



**విశ్వం వాయిస్ న్యూస్:** తలనొప్పి అనేక కంటి సమస్యలకి లక్షణమని చెప్పొచ్చు. తలనొప్పుల్లో మైగ్రేన్, టెన్షన్ తలనొప్పి, క్లస్టర్ తలనొప్పులు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలుసుకోండి.

**తలనొప్పి..**

అన్ని వయసుల వారికి వచ్చే ప్రధాన సమస్య. దీనిని మొదటి, రెండు భాగాలుగా విభజించొచ్చు. మొదటి తలనొప్పిలో మైగ్రేన్స్, టెన్షన్ తలనొప్పి, క్లస్టర్ తలనొప్పులు ఉన్నాయి. సైనస్ ఇన్ఫెక్షన్స్, దంతసమస్యలు, టెంపోరోమాండిబ్యులర్ సమస్యలు, మెదడులో కణితులు, కంటి సమస్యల వంటి అంతర్లీన పరిస్థితుల వల్ల రెండో రకం తలనొప్పి వస్తుంది.




**మైగ్రేన్ తలనొప్పి..**

మైగ్రేన్స్ ఫోటో ఫోబియా, ఫోనోఫోబియా, క్లస్టర్ తలనొప్పి వంటి మైగ్రేన్ లక్షణాలతో పాటు తీవ్రమైన కంటి నొప్పి ఉంటుంది. మైగ్రేన్ అనేది కళ్ళు ఎర్రగా మారడం, ప్రభావిత ప్రాంతంలో నొప్పి ఎక్కువై తలనొప్పిగా ఉంటుంది. టెన్షన్ తలనొప్పి నుదిటిపై నొప్పి, కంటినొప్పికి కారణమవుతుంది.

**మైగ్రేన్ తలనొప్పిని తగ్గించే టిప్స్..**

**హైపర్ మెట్రోపియా..**



హైపర్ మెట్రోపియాలో రెటీనాకు బదులుగా కంటి వెనుక భాగంలో చిత్రాలు ఏర్పడతాయి. దీని కారణంగా, సమీపంలోని వస్తువు అస్పష్టంగా కనిపించొచ్చు. కాబట్టి, నుదిటి కండరాలు దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తాయి. ఆస్టిగ్మాటిజం అనేది కార్నియా అసమానత కారణంగా చూపు సరిగ్గా ఉండదు. ఎక్కువసేపు చూసినా, తక్కువ వెలుతురులో పనిచేయడం, రాత్రిపూట డ్రైవింగ్ కారణంగా ఇది వస్తుంది. కంప్యూటర్ స్క్రీన్స్, మొబైల్స్, గ్యాడ్జెట్స్ ఎక్కువసేపు చూడడం వల్ల కంటికి ఇబ్బంది వస్తుంది. మీరు ఎక్కువసేపు కనురెప్పలు వేయకుండా కంప్యూటర్ స్క్రీన్స్ చూస్తే అది పెద్ద సమస్యలకి కారణమవుతుంది.



**కనురెప్పలు వేస్తుంటే..**

తరచుగా కనురెప్పలు వేస్తుంటే కళ్ళు తేమగా మారతాయి. ఎక్కువ బ్రైట్‌నెస్ కారణంగా కూడా కంటికి ఇబ్బంది ఏర్పడుతుంది. కళ్ళలో నీరు కారడం, అలసిపోయిన కళ్ళు, కాంతికి సున్నితత్వం, కంటి ఒత్తిడి కారణంగా కళ్ళు మండడం వంటి సమస్యలుంటాయి. మసక వెలుతురులో చదవడం, కుట్టుపని వల్ల కంటికి ఇబ్బంది కలుగుతుంది. మీకు కంటి ఒత్తిడి లక్షణాలు ఉంటే కంటి డాక్టర్‌ని కలిస్తే చాలా ముఖ్యం. కాబట్టి లెన్స్‌లు, గ్లాసెస్‌తో ఈ సమస్యని తగ్గించుకోవచ్చు.



**కార్నియా సమస్యలు..**

కార్నియా సమస్యల కారణంగా దృష్టి సరిగ్గా లేకపోవడం, తలనొప్పి వంటి సమస్యలొస్తాయి. కార్నియాకి నరాల సరఫరాతో సంబంధం ఉంది. ఇది ట్రైజెమినల్ నరాల ద్వారా సరఫరా ఉంటుంది. ఏదైనా ఇన్ఫెక్షన్, కార్నియా వాపు, కార్నియాకి గాయం అయినప్పుడు కంటిలో నీరు, కళ్ళు ఎర్రబారడం, ఫొటోసెన్సిటివిటీ, తీవ్రమైన నొప్పికి కారణమవుతాయి. ఈ నొప్పి ట్రైజెమినల్ నరాల మీద ఒత్తిడిని కలిగిస్తుంది.

**ఒత్తిడి..**

కంటి సమస్యలు తలనొప్పికి కారణమవుతాయి. దీనికి ఒత్తిడి ప్రధాన కారణం. మనం చూసే వస్తువుల చిత్రాలు రెటీనాపై పడతాయి. కార్నియా, లెన్స్ రెటీనాపై వస్తువుల చిత్రాలను ఏర్పరుస్తాయి. దీంతో చూపులో అస్పష్టత ఉంటుంది. కంటి ఒత్తిడి కారణంగా కంటిచూపు సరిగా లేకపోవడం వల్ల అనేక సమస్యలొస్తాయి. ఇది మయోపియా(దగ్గరి చూపు), హైపర్ హెట్రోపియా(దూరచూపు), ఆస్టిగ్మాటిజం కావొచ్చు.

**మందుల వాడకం..**

కళ్ళు పొడిబారడం వైద్య పరిస్థితులు, మందుల వల్ల సమస్య వస్తుంది. స్జోగ్రెన్ సిండ్రోమ్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధుల కళ్ళని పొడిబారడానికి కారణమవుతుంది. యాంటిడిప్రెసెంట్స్ వంటి మందుల వంటి యాంటికోలినెర్జిక్ కారణంగా పొడిగా మారతాయి. పొడి వాతావరణం కారణంగా కంటి ఒత్తిడి, పొడిబారడం జరుగుతుంది. పొడిబారడం వల్ల కళ్ళు ఫోకస్ చేయలేవు. దీని వల్ల తలనొప్పి వస్తుంది. డాక్టర్‌ని కలిస్తే సమస్య తీవ్రత ప్రకారం ట్రీట్‌మెంట్ ఉంటుంది.


కార్నియల్ ఇన్‌ఫ్లమేషన్(కెరాటిటిస్), వాపు (బ్లెఫారిటిస్), కండ్ల కలక వాపు కంటి వాపు కళ్ళు కదిలేటప్పుడు కళ్ళ మంట, నొప్పి కారణమవుతుంది. యాంటీ బయాటిక్ ఐ డ్రాప్స్ నొప్పిని తగ్గించడంలో సాయపడుతుంది.

**గ్లకోమా..**

గ్లకోమా అనేది కంటి లోపలి ఒత్తిడిని పెంచే సమస్య. దీనిని ఓపెన్ యాంగిల్ గ్లకోమా, యాంగిల్ క్లోజర్ గ్లాకోమా అని రెండు రకాలుగా విభజించొచ్చు. ఓపెన్ యాంగిల్ గ్లాకోమా సాధారణంగా నొప్పి లేకుండా ఉంటుంది. యాంగిల్ క్లోజర్ గ్లాకోమా తీవ్రమైన కంటినొప్పి, తలనొప్పి, కళ్ళు ఎర్రగా మారడం వంటి సమస్యలు ఉంటాయి. దీనిని లేజర్ ట్రీట్‌మెంట్‌తో సరి చేయొచ్చు. ఆప్టిక్ న్యూరిటిస్ అస్పష్టమైన దృష్టిని, కళ్ళ చుట్టూ నొప్పిని కలిగిస్తుంది. ఇది తలనొప్పికి కారణమవుతుంది. ఇంట్రావీనస్ స్టెరాయిడ్స్‌తో ట్రీట్‌మెంట్ చేయడానికి సాయపడుతుంది.

రెగ్యులర్‌గా తలనొప్పి ఉంటే కళ్ళని టెస్ట్ చేయించుకోవడం ముఖ్యం. ముఖ్యంగా ఇంట్రాక్రానియల్ ఒత్తిడిని సూచించే ఫండస్ పరీక్ష. తలనొప్పికి కారణమయ్యే కంటి సమస్యల్ని మినహాయించడంలో కూడా సాయపడుతుంది. లోపలి కంటి సమస్యలకి అప్పటికప్పుడు ట్రీట్‌మెంట్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



సినీ వాయిస్ CINEMA



# అద్భుతమైన లుక్‌తో ఆకట్టుకుంటున్న శ్రద్ధాదాస్

వైబ్రెంట్ అవుట్‌ఫిట్‌లో శ్రద్ధా దాస్ అద్భుతమైన లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఆకర్షణీయమైన చిత్రాలను షేర్ చేస్తూ అదుర్స్ అనిపిస్తుంది. ఆమె అందమైన విజువల్స్‌ను రూపొందించడంలో టీమ్‌వర్క్ కృషి గురించి శ్రద్ధాదాస్ పంచుకోవడం ఆమె గొప్పతనాన్ని చాటిచెప్తుతుంది. 2008లో 'సిద్దు ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో తెరంగేట్రం చేసిన శ్రద్ధాదాస్ త్వరగానే గుర్తింపు తెచ్చుకుంది. ఆమె 2009లో అల్లు అర్జున్‌తో కలిసి "ఆర్య 2"లో తన ప్రతిభను ప్రదర్శించింది మరియు "జిద్" మరియు "దిల్ తో బచ్చా హై జీ" వంటి చిత్రాలలో ప్రముఖ పాత్రలతో బాలీవుడ్‌లోకి ప్రవేశించింది. ఆమె ఇటీవలి ప్రయత్నాలు హిందీ టెలివిజన్ సిరీస్ "ఖాకీ: ది బీహార్ చాప్టర్" వరకు విస్తరించాయి, వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో ఆమె బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. ముఖ్యంగా, ఆమె గతంలో "నిరీక్షణ" చిత్రంలో కనిపించింది.




# పసుపు చీరలో మురిపిస్తున్న ఫరియా అబ్దుల్లా

పసుపు చీరలో నటి ఫరియా అబ్దుల్లా మురిపిస్తుంది.ఇటీవల సోషల్ మీడియాలో ఒక అద్భుతమైన ఫోటోను పంచుకుంది. తన రాబోయే తెలుగు చిత్రం "ఆ ఒక్కటి అడక్కు" విడుదలకు సిద్ధమవుతోంది, ఇది ప్రముఖ నటుడు అల్లరితో కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ. నరేష్. నటి ఇటీవల సోషల్ మీడియాలో ఒక అద్భుతమైన ఫోటోను పంచుకుంది. తన తమిళ తొలి చిత్రం "వల్లి మయిల్" ప్రీమియర్ కోసం వేచి ఉంది, ఇది ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉంది. ఈ చిత్రంలో ఆమె ప్రముఖ నటుడు విజయ్ ఆంటోనీకి జోడీగా కనిపించనుంది. "ఆ ఒక్కటి అడక్కు" మరియు "వల్లి మయిల్" రెండింటినీ హొరిజోన్‌లో ఉంచడంతో, ఫారియా అబ్దుల్లా రాబోయే సంవత్సరంలో బిజీగా మరియు ఉత్తేజకరమైన సంవత్సరం కోసం సిద్ధంగా ఉన్నారు.

క్రీడా వాయిస్

# ప్రి క్వార్టర్స్‌కు సింధు



నింగ్బో(చైనా): ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. మహిళల సింగిల్స్‌లో పివి సింధు శుభారంభం చేయగా.. పురుషుల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ లక్ష్యసేన్ ఓటమిపాలయ్యాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సింధు వరుససెట్లలో మలేషియా షట్లర్‌ను చిత్తుచేసింది. హోరాహోరీగా సాగిన ఈమ్యాచ్‌లో సింధు 21-18, 14-21, 21-19తో మలేషియాకు చెందిన 33వ ర్యాంకర్ గో-జిన్-వురును ఓడించింది. ఈ మ్యాచ్ సుమారు 64నిమిషాలసేపు హోరాహోరీగా సాగింది. ప్రి క్వార్టర్స్‌లో సింధు 6వ సీడ్ చైనాకు చెందిన హన్-వురుతో క్వార్టర్స్ బెర్త్‌కు పోటీపడనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ పోరాటం ముగిసింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి-త్రీసా జోలీ 2-21, 11-21తో 4వ సీడ్ చైనా షట్లర్ల చేతిలో ఓడారు.

## శ్రీజేశ్ పోరాడి...



సిడ్నీ: వరుస ఓటములకు చెక్ పెట్టాలని స్టార్ గోల్ కీపర్ శ్రీజేశ్ మైదానంలోకి అడుగిడినా.. భారత హాకీ జట్టుకు ఓటమి తప్పలేదు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత హాకీ జట్టు బుధవారం జరిగిన మూడో మ్యాచ్‌లో 1-2గోల్స్ తేడాతో ఆసీస్ చేతిలో ఓటమిపాలైంది. తొలి రెండో మ్యాచ్‌లతో పోల్చిచూస్తే ఈ మ్యాచ్‌లో భారత హాకీ జట్టు ఆటగాళ్లు అద్భుతంగా పుంజుకున్నారు. డిఫెన్స్‌లో పటిష్టంగా ఉన్న భారత్.. ఆస్ట్రేలియాకు చివరి వరకు గట్టి పోటీనిచ్చింది. 44వ ని.లో భారత్ తరఫున ఏకైక గోల్‌ను జుగ్‌రాజ్ సింగ్ పెనాల్టీని గోల్‌గా మలుచగా.. 44, 49వ ని.లలో జెరెమీ హేవార్డ్ ఆసీస్ తరఫున రెండు గోల్స్ కొట్టి భారత జట్టు విజయావకాశాలపై నీళ్లు చల్లాడు. తొలి మ్యాచ్‌లో 1-5, రెండో మ్యాచ్‌లో 2-4గోల్స్‌తో ఓడిన భారత్%ూ% సిరీస్ చేజారకుండా ఉండాలంటే తప్పన నెగ్గాల్సిన మ్యాచ్‌లోనూ పరాజయాన్ని చవిచూసింది. నాల్గో మ్యాచ్ శుక్రవారం జరగనుంది.

# కొంపముంచిన స్లో ఓవర్ రేట్.. రాజస్థాన్‌పై గుజరాత్ సంచలన విజయం



ఐ పీ ఎల్ 2024లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో ఇవాళ (ఏప్రిల్ 10) జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ రాజస్థాన్ రాయల్స్ కొంపముంచింది. రాయల్స్ నిర్దిష్ట సమయానికి (ఓవర్ రేట్‌లో) ఐదు నిమిషాలు వెనుకబడి ఉండటంతో చివరి ఓవర్‌లో సర్కిల్ బయట ఓ ఫీల్డర్‌ను తక్కువగా ఉంచాల్సి వచ్చింది.

**ఇదే రాజస్థాన్ ఓటమికి కారణమైంది.**

6 బంతుల్లో 15 పరుగులు అవసరమైన సందర్భంలో.. సర్కిల్ బయట ఓ ఫీల్డర్ తక్కువగా ఉండటంతో గుజరాత్ బ్యాటర్లు ఫ్రీగా షాట్లు ఆడి గెలుపుకు కావాల్సిన పరుగులు రాబట్టారు. ఈ ఓవర్‌లో గుజరాత్ బ్యాటర్లు సర్కిల్ పై నుంచి సులువుగా షాట్లు ఆడి మూడు బౌండరీలు సాధించారు. ఇన్నింగ్స్ చివరి బంతికి రషీద్ ఖాన్ ఫోర్ కొట్టి గుజరాత్‌ను గెలిపించాడు. దీనికి ముందు కుల్దీప్ సేన్ 19వ ఓవర్‌లో 20 పరుగులిచ్చి గుజరాత్‌ను గెలుపు లైన్‌లో నిలబెట్టాడు. మ్యాచ్ ఆరంభంలో ఇదే కుల్దీప్ 10 బంతుల వ్యవధిలో మూడు వికెట్లు తీసి రాజస్థాన్‌ను మ్యాచ్‌లోకి తెచ్చాడు. మొత్తంగా చూస్తే స్లో ఓవర్ రేటే రాజస్థాన్ పాలిట శాపంగా మారింది.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. రియాన్ పరాగ్ (48 బంతుల్లో 76బీ 3 ఫోర్లు, 5 సిక్సర్లు), సంజూ శాంసన్ (38 బంతుల్లో 68 నాటౌట్‌బీ 7 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులు మెరిపించడంతో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 196 పరుగుల భారీ స్కోర్ చేసింది. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో యశస్వి 24, బట్లర్ 8, హెట్‌మైర్ 13 (నాటౌట్) పరుగులు చేశారు. ఉమేశ్ యాదవ్, రషీద్ ఖాన్, మోహిత్ శర్మ తలో వికెట్ తీశారు.

అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన గుజరాత్‌ను రాహుల్ తెవాతియా (22), రషీద్ ఖాన్ (24 నాటౌట్) సంచలన ఇన్నింగ్స్‌లు ఆడి గెలిపించారు. ఈ ఇద్దరు ఆఖరి రెండు ఓవర్లలో 37 పరుగులు రాబట్టి రాజస్థాన్‌కు గెలుపును దూరం చేశారు. గుజరాత్ ఇన్నింగ్స్‌కు తొలుత సాయి సుదర్శన్ (35), శుభ్‌మన్ గిల్ (72) గట్టి పునాది వేశారు. గుజరాత్ ఇన్నింగ్స్‌లో మాథ్యూ వేడ్ 4, అభినవ్ మనోహర్ 1, విజయ్ శంకర్ 16, షారుక్ ఖాన్ 14 పరుగులు చేసి ఔటయ్యారు. కుల్దీప్ సేన్ (4-0-41-3), చహల్ (4-0-43-2) రాణించినప్పటికీ రాజస్థాన్‌కు ఓటమి తప్పలేదు.

# వన్డే ప్రపంచకప్‌కు వేదికలు ఖరారు..

వన్డే ప్రపంచకప్ 2027కు వేదికలు ఖరారయ్యాయి. అక్టోబర్ %డ% నవంబర్ నెలల్లో జరగనున్న ఈ మెగా టోర్నమెంట్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ప్రస్తుతానికి, దక్షిణాఫ్రికాలో జరగబోయే మ్యాచ్‌లకు వేదికలు ఖరారు అయ్యాయి. దక్షిణాఫ్రికాలో 11 ఐసీసీ గుర్తింపు పొందిన మైదానాలు ఉండగా, వాటిలో ఎనిమిదింట ప్రపంచకప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. హోటల్స్, ఎయిర్‌పోర్ట్‌లు, స్టేడియం కెపాసిటీ తదితర అంశాలు పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ ఎనిమిది వేదికలను వరల్డ్‌కప్ మ్యాచ్‌ల కోసం ఎంపిక చేసినట్లు క్రికెట్ సౌతాఫ్రికా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫోలెట్సీ మోసెకీ తెలిపారు. జింబాబ్వే నమీబియాలో జరుగబోయే మ్యాచ్‌లకు సంబంధించిన వేదికలు త్వరలోనే ఖరారుకానున్నాయి.

**2027 వన్డే ప్రపంచకప్ కు దక్షిణాఫ్రికాలో ఆతిథ్యమివ్వనున్న మైదానాలు..**

వేదికలు వాండరర్స్.

ప్రిటోరియాలోని సెంచూరియన్ పార్క్.

కింగ్స్‌మీడ్.


గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్

పార్ల్‌లోని బోలాండ్ పార్క్.

న్యూలాండ్స్.

బ్లూమ్‌ఫోంటైన్‌లోని మాంగాంగ్ ఓవల్.

తూర్పు లండన్‌లోని బఫెలో పార్క్.



బెనోని, జేబీ మార్క్స్ ఓవల్, డైమండ్ ఓవల్ మైదానాల్లో వసతులు సక్రమంగా లేనందుకు వాటిని పక్కకు పెట్టారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com